విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

ఆదివారం 25 ఆగస్టు 2024   8 పేజీలు

కృష్ణాజలాల సరఫరా...
నీటి మూటలేనా?

- కొండపల్లి, ఇబ్రహీంపట్నం ప్రాంతాలలో పారిశ్రామిక కాలుష్యాన్ని నివారించాలి !
- సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 27, 28, 29 తేదీలలో "ప్రజారోగ్య పరిరక్షణ పాదయాత్ర"
- సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ: తిరువూరు నియోజకవర్గం మొత్తానికి కృష్ణాజలాలను సరఫరా చేస్తాం అని చెప్పిన "నాటి ప్రభుత్వాల మాటలు నీటి మూటలు"గా మారిపోయాయని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ విమర్శించారు. దోనేపూడి శంకర్ ఆధ్వర్యంలో 27,28,29తేదీలలో జరగనున్న ప్రజా ఆరోగ్య పరిరక్షణ పాదయాత్రను జయ ప్రదం చేయాలని కోరుతూ శనివారం స్థానిక దాసరిభవన్‌లో మిగతా 2 లో ...

28న భూ బాధితుల
రాష్ట్ర సదస్సు

విజయవంతానికి 'జంగాల' పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పేదల ఆక్రమణలో ఉన్న భూములకు, ఇళ్ళ స్థలాలకు పట్టాలు ఇవ్వాలని... భూ అక్రమ లావాదేవీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో విజయవాడలోని దాసరిభవన్‌లో ఈ నెల 28వ తేదిన భూ బాధితుల రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ తెలిపారు. ఈ సదస్సుకు జిల్లాలో ఉన్న భూ బాధితులు తరలివెళ్ళాలని పిలుపునిచ్చారు. గుంటూరు మల్లయ్య లింగంభవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సదస్సుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో భూ దందాలు మిగతా 2 లో ...

గ్రామీణ ప్రాంతాలకు ఆరోగ్య సేవలు

ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్వచ్ఛంద సేవా సంస్థలు నిర్వహిస్తున్న వైద్య శిబిరాలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తే గ్రామీణ ఆరోగ్య ప్రమాణాలు మెరుగవుతాయని లావు శ్రీకృష్ణదేవ రాయలు అన్నారు. గుంటూరులోని 'ది విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, మానవత, కొరిటాల ఇందిర శేషగిరిరావు ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరానికి మిగతా 2 లో ...

సమస్యల పరిష్కారానికి చర్యలు : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లాలోని ఎస్సీ ఎస్టీ వర్గాల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆధ్వర్యంలో ప్రతి నెల నాలుగో శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కలెక్టర్ కార్యాలయంలో శనివారం మొదటిసారి నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ మిగతా 2 లో ...

వాతావరణ సమతుల్యానికి
మొక్కలు నాటాలి

విశాలాంధ్ర-మేడికొండూరు: వాతావరణ సమతుల్యానికి, పచ్చదనానికి ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి తెలిపారు. పేరేచర్లలో విలేజి రీ కన్స్ట్రక్షన్ ఆర్గనైజేషన్ (వీఆర్ఏ) ఆధ్వర్యంలోని థామస్ లైవ్ లీ హుడ్ లెర్నింగ్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో శనివారం కలెక్టర్ నాగలక్ష్మి మొక్కలు నాటారు. విరివిగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిన వీఆర్ఏ ను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా పదివేల మొక్కలు నాటేందుకు 15 గ్రామాల నుండి వచ్చిన ప్రజలతో పాటు మూడు స్కూళ్ల నుండి వచ్చిన విద్యార్థులు తీసుకెళ్లిన మొక్కలను తప్పకుండా నాటి వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత తమదేనని తెలిపారు. ఈ కార్యక్రమం మనతో పాటు మిగతా 2 లో ...

వికసిత ఆంధ్రప్రదేశ్ డాక్యుమెంట్ తయారీకి
సిద్ధం కావాలి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 డాక్యుమెంట్ తయారీపై శనివారం సాయంత్రం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అధికారులు, క్షేత్ర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 డాక్యుమెంట్ తయారుచేసి పంపాలని ఆదేశించిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో రూ. 78 వేల కోట్ల ఉత్పత్తి ఉందని, దీన్ని మరో 15 శాతం పెంచి ఆదాయం మిగతా 2 లో ...

ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్
5వ లైన్, ద్వారకానగర్, విశాఖపట్నం-530 016

నరసరావుపేట బ్రాంచి ప్రారంభోత్సవం

తేది 25-08-2024 ఆదివారం
ఉదయం 10-00 గంటలకు
మన బ్యాంకు 52వ బ్రాంచిగా
నరసరావుపేట బ్రాంచి ని
10-4-104/బి, అన్నపూర్ణమ్మ హాస్పిటల్ ఎదురుగా
అరండల్‌పేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా లో
నూతన బ్రాంచి ప్రారంభోత్సవం
సందర్భంగా శ్రేయోభిలాషులు, మిత్రులు, ఖాతాదారులు అందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా కోరుచున్నాము.

తేది 24-8-2024
విశాఖపట్నం

ఇట్లు
ముఖ్య కార్యనిర్వహణాధికారి

(మొదటి పేజీ తరువాయి)

28న భూ బాధితుల రాష్ట్ర సదస్సు

రోజురోజుకు పెరిగి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు భూ దందాలకు పాల్పడినట్లు స్పష్టమైన ఆధారాలతో సహా బయటకు వస్తున్నాయని, వీరిని కఠినంగా శిక్షించడంతో పాటు ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన భూ పోరాటాల ద్వారా గత 20, 30 సంవత్సరాలుగా గృహాలను ఏర్పాటు చేసుకుని జీవనం కొనసాగిస్తున్న నిరుపేదల నివాసాలకు ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని కోరారు. నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత నింగినంటిన నిత్యవసర ధరలతో కనీసం రెండు పూటల తిండి లేని పరిస్థితిలో దేశంలో నెలకొందని అన్నారు. ఈ నేపథ్యంలో నిత్యవసరాలు, పెట్రోల్, డీజిల్ ధరలు నియంత్రించి పేదల ఆకలి తీర్చమని ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు గాను సీపీఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుంచి 6వ తేదీ వరకు ప్రచారాందోళన కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగిందని, 6వ తేదీన కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నా చేపట్టనున్నట్లు వెల్లడించారు.

చేతులుదులుపుకోవడం సరికాదు:

విశాఖ అచ్యుతాపురం ఫార్మ కంపెనీలో జరిగిన ప్రమాదంలో 18 మంది మృత్యువాత పడటం, అనేక మంది క్షతగాత్రులవ్వడం పట్ల జంగాల అజయ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఇటువంటి ప్రమాదమే జరిగినప్పుడు జగన్‌మోహన్ రెడ్డి బాధిత కుటుంబాలకు కోటి ఇచ్చి చేతులుదులుపుకున్నారని, ప్రస్తుతం సీఎం చంద్రబాబు కూడా నష్టపరిహారం ఇచ్చి చేతులుదులుపుకునే ప్రయత్నం చేయడం సరికాదని అన్నారు. ఘటనకు గల కారణాలను అన్వేషించాలని, భవిష్యత్తులో పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. హోంమంత్రి ఫోన్ చేసిన కంపెనీ యాజమాన్యం స్పందించకపోవడం విచారకరమని అన్నారు. ప్రభుత్వంపై ఎంత భయం ఉందో ఈ ఘటన ఉదాహరణ అని అన్నారు. బాధితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. నగర కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ గుంటూరు నగరంలో ప్రగతినగర్, సీఆర్ నగర్‌తో పాటు అనేక ప్రాంతాలలో పేదలు భూముల ఆక్రమణ ద్వారా నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని, వీరందరికి కూడా ఇళ్ళ పట్టాలు మంజూరు చేయాలని కోరారు. నగరంలో ఉన్న భూ బాధితులందరూ 28న విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ వలి, అధ్యక్షులు జంగాల చైతన్య, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి బందారపు యస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాలకు ఆరోగ్య సేవలు

శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, భాష్యం విద్యా సంస్థ అధినేత భాష్యం రామకృష్ణలు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా ప్రయోజనార్థం మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు గాను నిర్వాహకులను అభినందించారు. ది విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంక్ అందిస్తున్న సేవలను వారు కొనియాడారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ సేవా రంగాలలో ఉండాల్సిన విద్య, వైద్యం కార్పొరేటీకరకు గురి అవ్వడం వలన పేదలు అప్పులపాలవుతున్నారని, ఈ పరిస్థితులలో వైద్య శిబిరాల నిర్వహణతో ఊరట కలిగించవచ్చన్నారు. బ్యాంకు మేనేజర్ కోటా బుల్లి కుమార్ మాట్లాడుతూ అతి తక్కువ వడ్డీ రేట్లతో విద్యా రుణాలు అందిస్తూ పేద ప్రజలకు తోడ్పడుతుందన్నారు. వైద్య శిబిరానికి డాక్టర్ పాటిబండ్ల శివాజీ, డాక్టర్ పి.ప్రసన్నకుమార్, డాక్టర్ ఎన్వీ పద్మజ, శంకర్ కంటి ఆసుపత్రి సిబ్బంది హాజరై 150 మంది రోగులకు సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో కొరిటాల శేషగిరిరావు, ఇందిర, మానవత చైర్మన్ పావులూరి రమేష్, అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీనివాసరావు, కార్యదర్శి కె. సతీష్, టి. ధనంజయ రెడ్డి, బ్యాంక్ కమిటీ మెంబర్స్ కోట మాల్యాద్రి, ఎస్.లక్ష్మీ సుజాత, కె.రమణ బాబు, ఎన్. సాంబశివరావు, వి.సుబ్రహ్మణ్యం, గురవారెడ్డి, లక్ష్మీ సామ్రాజ్యం, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వికసిత ఆంధ్రప్రదేశ్ డాక్యుమెంట్ తయారీకి సిద్ధం కావాలి

పెంచేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ నెల 27వ తేదీన మండల స్థాయిలో డాక్యుమెంట్ తయారీపై కార్యక్రమం నిర్వహించాలన్నారు. గ్రామాల్లో ఉద్యాన, వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య, చేనేత తదితర శాఖల ఉత్పత్తులు, వాటి విలువలను పెంచేందుకు మార్గాలను అన్వేషించాలన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖకు చెందిన అధికారులతో పాటు రైతులు, ప్రజా ప్రతి నిదులు, రైతు సంఘాలు, చేనేత సహకార సంఘాలు, మత్స్య సహకార సంఘాల ప్రతినిధులను భాగస్వాములు చేసి వారి సలహాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్ డీఆర్ఓ శ్రీదేవి, సిపిఓ గణేష్, డీఆర్డిఏ పిడి నాగేశ్వర నాయక్, జిల్లా పరిశ్రమల అధికారి వెంకట్రావు, ఏపిఐఐసీ జడ్ఎం సీతారామయ్య, బీసీ సంక్షేమ అధికారి రమేష్, ఐసిడిఎస్ పిడి సువర్ణ, డిఎంహెచ్ఓ డా. గీతాబాయి, తదితర జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు తదితర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఉన్నా... లేనట్టే..!

- నగరంలో 60శాతం పని చేయని సీసీ కెమెరాలు
- నిర్వహణకు నాలుగేళ్లగా డబ్బులు లేకపోవడమే కారణం?
- ప్రైవేటు సీసీ ఫుటేజీలపైనే ఆధారపడుతున్న పోలీసులు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: నగరంలో నిఘా నేత్రాలు అలంకార ప్రాయంగా మారాయి. నేరాలను ఛేదించేందుకు, నేరస్తులను పట్టుకునేందుకు ఏమాత్రం ఉపయోగపడటం లేదు. దీంతో పోలీసులు ముప్పు తిప్పలు పడాల్సి వస్తోంది. నేరస్తులు సులభంగా తప్పించుకునేందుకు అవకాశం కలుగుతోంది. విజయవాడ నగరంలో నేరాల నియంత్రణలో భాగంగా 2015లో భారీగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. పోలీసు అధికారుల ఆధ్వర్యాన నగరం నలువైపులా కలిపి సుమారు 6వేల కెమెరాలను పెట్టారు. ప్రధాన రహదారుల నుంచి అన్ని అంతర్గత రహదారుల్లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటుచేశారు. వాటిని పోలీస్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేసి ప్రత్యేకంగా డీఎస్పీ స్థాయి అధికారి నిరంతరం పర్యవేక్షిస్తుండేవారు. తద్వారా నగరంలో ఏమూలన ఏమి జరిగినా వెంటనే తెలుసుకునే అవకాశం ఉండేది. అదే విధంగా ప్రైవేటు అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాలు, వ్యాపార సంస్థల్లోనూ, రాత్రివేళ వ్యాపారం చేసుకునే ప్రతి షాపులో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలని షరతు విధించారు. దీంతో నగరంలో పెద్ద ఎత్తున సీసీ కెమెరాలు ఏర్పాటుచేశారు.

నిధుల కొరతతో నిర్వహణకు గ్రహణం

కొన్నేళ్లుగా నగరంలో పోలీసులు ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు సక్రమంగా పని చేయడం లేదు. దాదాపు 2021 నుంచి నగరంలో సీసీ కెమెరాల నిర్వహణను గాలికొదిలేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా నిధులు కేటాయించకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. గతంలో బత్తిన శ్రీనివాసులు సీపీగా ఉన్న సమయంలో సీసీ కెమెరాల మరమ్మతులు, నిర్వహణ కోసం నిధులు ఇవ్వాలని మూడు, నాలుగు సార్లు ప్రభుత్వానికి లేఖలు రాసినట్లు సమాచారం. అయినా ప్రభుత్వం పట్టించుకోలేదు. దీంతో పోలీసులు కూడా చేసేదేమీ లేక సీసీ కెమెరాల గురించి వదిలేశారు. ప్రస్తుతం సుమారు 6వేల కెమెరాలకు గాను, 2వేల కెమెరాలు కూడా సక్రమంగా పనిచేయడం లేదని తెలిసింది. కనీసం కీలకమైన ప్రధాన రహదారుల్లో కూడా కెమెరాలు పాడైపోయాయి. దీంతో ఏమైనా నేరాలు జరిగినప్పుడు పోలీసులు ప్రైవేటు సీసీ కెమెరాలపై ఆధారపడాల్సి వస్తోంది. దీనివల్ల నేరాల నియంత్రణకు, నేరస్తులను పట్టుకునేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కేసు విచారణలో జాప్యం జరుగుతోందని పోలీసు అధికారులు చెబుతున్నారు. వెంటనే ప్రస్తుత ప్రభుత్వం అయినా కీలకమైన విజయవాడ నగరంలో సీసీ కెమెరాల నిర్వహణపై దృష్టి పెట్టి నిర్వహణకు నిధులు విడుదల చేయాలని కోరుతున్నారు.

కృష్ణాజలాల సరఫరా...నీటి మూటలేనా?

గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు పోతున్నా కిడ్నీ బాధితుల వ్యధలు పాలకులు పట్టడంలేదని, కూత వేటు దూరంలో కృష్ణాజలాలు వున్నా సరఫరా చేసే నాధులే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము తాగుతున్న మంచినీళ్ళే కబళిస్తున్నాయని తెలిసినా, ఫ్లోరైడ్, సిలికాన్ కలుషిత నీరు తమ ఆరోగ్యాన్ని ధ్వంసం చేస్తున్నా ఉన్న ఊరి మీద ప్రేమ వదలలేక, తమ ప్రాణాలు అనంత వాయువుల్లో కలసిపోతున్నా స్వంత ఊరిలోనే జీవనం సాగిస్తున్నారని చెప్పారు. కొండపల్లి, ఇబ్రహీంపట్నం ప్రాంతాలల్లో పరిశ్రమల నుంచి వెలువడే వాయు కాలుష్యం ప్రజల ఆరోగ్యాన్ని హరించివేస్తుందని బూడిదతో ప్రజలు సహజీవనం చేసున్నా ప్రభుత్వాలకు చీమకుట్టినట్లైనా లేదన్నారు. "పాడెక్కుతున్న ప్రజారోగ్యాన్ని కాపాడాలి" కోరుతూ సీపీఐ ఆధ్వర్యాన ఆగస్టు 27,28,29 తేదీలో "ప్రజారోగ్య పరిరక్షణ పాదయాత్ర" ఎ. కొండూరు నుండి ఆగస్టు 27వ తేదిన ప్రారంభమై చీమలపాడు, పుల్లూరు, మైలవరం, చంద్రగూడెం, ఇబ్రహీంపట్నం, విజయవాడల మీదుగా గ్రామగ్రామాన జరిగే 100 కిలో మీటల్ల "ప్రజారోగ్య పరిరక్షణ పాదయాత్ర" లో ప్రజలు భాగస్వాములు కావాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా సమితి సమితి తరుపున ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వ రరావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు, కౌలు రైతుదారుల సంఘం జిల్లా నాయకులు పేయ్యల వెంకటేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు లంకా గోవింద రాజులు పాల్గొన్నారు.

పాదయాత్ర వివరాలు:

27వ తేది మంగళవారం, ఉదయం 8 గంలకు ఎ.కొండూరు దయాలసిస్ సెంటర్ నుండి ప్రారంభం. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పాదయాత్ర ప్రారంభిస్తారు. కొండూరు నుండి, చైతన్య నగర్ కాలనీ, దీపా నాయక్ తండా, చీమలపాడు, రామచంద్రాపురం, పుల్లూరు. పుల్లూరు, చంద్రగూడెం, మైలవరం చేరుతుంది. 28వ తేది బుధవారం, ఉదయం 9 గంటలకు మైలవరం నుండి తిరిగి ప్రారంభమైయ్యే పాదయాత్రలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అక్కినేని వనజ పాల్గొంటారు. వెంకటాపురం, కొండపల్లి రైల్వే స్టేషన్ మీదుగా ఇబ్రహీంపట్నం చేరుకుంటుంది. సాయంత్రం 6.00 గంటలకు ఇబ్రహీపట్నంలో జరిగే సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి. ఈశ్వరయ్య ప్రసంగిస్తారు. అనంతరం పాదయాత్ర రాయనపాడు మీదుగా గొల్లపూడి చేరుతుంది. 29వ తేది గురువారం, ఉదయం 9.00గంటలకు గొల్లపూడి ఏఐటీయూసీ కార్యాలయం నుంచి ప్రారంభమైత్యే పాదయాత్రలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, కార్యదర్శివర్గ సభ్యులు జి.ఓబులేసు పాల్గొంటారు. గొల్లపూడి నుండి, బైపాస్ రోడ్డు, ఐరన్ యార్డ్, సితార సెంటర్, చిట్టినగర్, నెహ్రూబొమ్మ సెంటర్, లెనిన్ భవన్, రమణయ్య కూల్‌డ్రింక్ షాప్, మెయిన్ బజార్, వినాయకుడి గుడి, పైవంతెన, కంట్రోల్ రూమ్, చల్లపల్లి బంగ్లా, సీపీఐ కార్యాలయం, దాసరిభవన్, హనుమాన్ పేట, ఐలాపురం హొటల్ మీదుగా అలంకార్ సెంటర్, లెనిన్ సెంటర్‌కి చేరుకుంటుంది. సాయంత్రం 4.00గంటలకు ముగింపు సభ. కిడ్నీ బాధితులు, ప్రజలతో సభ జరుగుతుంది. ఈ సభలో సీపీఐ జాతీయ సమితి కార్యదర్శి కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు సీహెచ్.కోటేశ్వరరావు, సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి బి.కోటేశ్వరరావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్రబాబు, సీపీఐ ఎన్టీఆర్ జిల్లా సహాయ కార్యదర్శి బుడ్డి రమేష్ ప్రసంగిస్తారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి కళాకారులచే కళారూపాలు, విప్లవగీతాలాపన ఉంటుంది.

వాతావరణ సమతుల్యానికి మొక్కలు నాటాలి

మన భవిష్యత్తు తరాల కొరకు చేపట్టే గొప్ప కార్యక్రమాన్ని తెలిపారు. ప్రస్తుతం నాటిన మొక్కలను మూడు సంవత్సరాల వరకు సంరక్షించగలిగితే వాటి మనుగడకు భరోసా ఇచ్చినట్లేనని తెలిపారు. ప్రస్తుతం గుంటూరు జిల్లాలో 2 లక్షల మొక్కలను సమీకరించి సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉంచామని తెలిపారు. సిఎస్ఆర్ కింద భారీ ఎత్తున మొక్కలు నాటేందుకు వివిధ సంస్థల ముందుకు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలు, ఎన్జీవోలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా వీఆర్పి వ్యవస్థాపకులు ఫా వేలంగిని మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా పదివేల మొక్కలను నాటే కార్యక్రమా న్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో డిఎఫ్ఓ మహబూబ్ బాషా, డ్రామా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉమాదేవి, డీఈఓ వీరాచారి, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ మధుసూదన్ రావు, మేడికొండూరు తహసీల్దార్ పద్మనాభుడు, జిల్లా రెవిన్యూ అసోసియేషన్ ప్రెసిడెంట్ కిరణ్, స్థానిక ప్రజలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు : కలెక్టర్

సూరత్‌లు ప్రజా వేదికకు హాజరైన ఎస్సీ, ఎస్టీ వర్గాల బాధితుల నుండి అర్జీలు స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా నలుమూల నుండి 16 మంది ఈ ప్రజా వేదికలో తమ సమస్యలపై అర్జీలను అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెల నాలుగో శనివారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లాలోని ఎస్సీ ఎస్టీ వర్గాల వారు తమ సమస్యలను తెలియజేసి సత్వరం పరిష్కరించుకోవాలని అన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి : సీపీ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): సైబర్ నేరాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎన్టీఆర్ జిల్లా సీపీ ఎస్వీ.రాజశేఖరబాబు అన్నారు. సైబర్ క్రైమ్ ఏసీపీ తేజేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులను సైబర్ కమాండోలుగా ఏర్పాటు చేశారు. వీరికి సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని వివిధ సైబర్ నేరాల పై వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా రాజశేఖరబాబు మాట్లాడుతూ సైబర్ నేరాల పై ప్రజలకు వినూత్న రీతిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. సైబర్ సిటిజన్ మొబైల్ యాప్, 1930 కాల్ సెంటర్, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్, ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్, సైబర్ సోల్జర్స్ తదితర అంశాలను వివరించారు. ఆన్‌లైన్‌లో గేమ్స్, ఆన్‌లైన్ లోన్స్, కోడ్ స్కాన్, పార్ట్ టైం జాబ్స్, వాట్సాప్ ద్వారా, ఫేస్ బుక్, ట్విట్టర్ టెలిగ్రాం తదితర యాప్‌ల ద్వారా ఫేక్ ఐడీలు మెసేజ్ రూపంలో లింక్‌లు, ఓఎల్ఎక్స్‌లో తక్కువ ధరకు వస్తువులు అమ్ముతామని, ఢిల్లీ, ముంబాయి పోలీసుల మని చెప్పి తప్పుడు కాల్స్ చేయడం, ఇలాంటి వాటి పై ప్రజలను సైబర్ నేరాల బారినపడుతున్నారన్నారు. సైబర్ నేరాల పై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం కమాండ్ కంట్రోల్‌ను ఆయన సందర్శించారు. సీసీ కెమెరాలను పర్యవేక్షించి, ట్రాఫిక్ రద్దీ పై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీసీపీలు గౌతమి షాలి, ఏబీటీఎస్ ఉదయరాణి, టీ.హరికృష్ణ, సీఐలు గుణరామ్, పి.శ్రీను, వాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, హనీష్ 200 మంది సైబర్ కమాండోలు పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: ఈనెల 27వ తేదీ నుంచి సీపీఐ తలపెట్టిన ప్రజారోగ్య పరిరక్షణ పాదయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి ఎం.త్యాగరాజు పిలుపునిచ్చారు. ఈ యాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శనివారం ఆయన విస్సన్నపేటలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తిరువూరు నియోజకవర్గంలోని ఎ.కొండూరు, గంపలగూడెం మండలాల్లో కిడ్నీ బాధితులకు న్యాయం చేయాలని ఈ యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కిడ్నీ బాధితులందరికీ అవసరమైన మందులు, ప్రతి ఒక్కరికీ కనీసం రూ.10వేలు పింఛను అందజేయాలని, డయాలసిస్ కేంద్రాన్ని ఆధునీకరించాలని డిమాండ్ చేశారు. తిరువూరు నియోజకవర్గం మరో ఉద్దానంలా మారక ముందే పాలకులు ఈ ప్రాంతానికి కృష్ణాజలాలు పంపిణీ చేసి, ప్రజలను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈనెల 27వ తేదీన ఎ.కొండూరులో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ఆధ్వర్యంలో ఆరంభమయ్యే ఈ యాత్ర 28, 29వ తేదీ వరకు కొనసాగి, విజయవాడ లెనిన్ సెంటర్‌లో ముగుస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చాట్ల పుల్లారావు, పి.శ్రీనివాసరావు, జి.నాంచారయ్య, నాగరాజు, సాంబశివరావు, మహేశ్వరరావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సారూ....ఎన్నికల వేతనం ఎప్పుడిస్తారు

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలకు బి.ఎల్.ఓ.లు మరియు ఇతర సిబ్బందికి వేతనం ఇమ్మని సి.ఇ.ఓ. ఆదేశాల ఉన్నా ఇంత వరకు వేతనం ఎన్నికల అధికారి ఇవ్వలేదని బూత్ లేవల్ సిబ్బంది తహశీల్దార్ కి వినతిపత్రం అందజేశారు.శనివారం సదరు సిబ్బంది ఎన్నికలు గడచి మూడు నెలలు అవుతున్నా రావాల్సి పైకము ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి ఇంత వరకు ఇవ్వలేదని సదరు విషయాన్ని పై అధికారులకు తెలియజేసి త్వరగా వేతనం ఇచ్చే ఏర్పాటు చేయాలని బి.ఎల్.ఓ లు మరియు ఇతర సిబ్బంది తహశీల్దార్ నవీన్ కుమార్ ని కోరారు.

ఫ్లోరైడ్ రహిత నియోజకవర్గంగా చేయాలి

విశాలాంధ్ర-నందిగామ: తిరువూరు నియోజకవర్గాన్ని ఫ్లోరైడ్ సిలికాన్ రహిత నియోజకవర్గంగా మార్చాలని నియోజకవర్గంలోని కిడ్నీ బాధిత గ్రామాలకు కృష్ణా జలాలు సరఫరా చేయాలని సీపీఐ నందిగామ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కట్టా చామంతి, మండల కార్యదర్శి మన్నే హనుమంతరావు డిమాండ్ చేశారు. స్థానిక చంద్ర రాజేశ్వరరావుభవన్లో శనివారం ఈనెల 27,28, 29 తేదీల్లో తిరువూరు నియోజకవర్గ నుండి విజయవాడ వరకు జరిగే ప్రజారోగ్య పరిరక్షణ సంబంధించి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ చేపట్టిన పాదయాత్రకు రాజకీయాలకు అతీతంగా ప్రజలు మద్దతు తెలిపి పాదయాత్రను జయప్రదం చేయాల ని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు జిల్లేపల్లి తుఫాన్ బాబు సురేష్ కృష్ణ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

లారీని ఢీకొన్న కారు- తప్పిన పెనుప్రమాదం

విశాలాంధ్ర-గన్నవరం : ఎన్‌హెచ్ 16 నేషనల్ హైవేలో కేసరపల్లి బుడమేరు వంతెన వద్ద లారీని ఓవర్ ట్రాక్ చేసే సమయంలో కారు లారీ వెనుకభాగాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారికి స్వల్పగాయాలయ్యాయి. పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

భూ అక్రమ లావాదేవీలను రద్దు చేయాలి

విశాలాంధ్ర-మచిలీపట్నంటౌన్ : భూ అక్రమ లావాదేవీలను రద్దుచేసి పేదల ఆక్రమణలో ఉన్న భూములకు, ఇళ్ల స్థలాలకు, పట్టాలు ఇవ్వాలని సీపీఐ మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగంఫిలిప్ అన్నారు. మోదుమూడి శ్రీహరిరావుభవనంలో శనివారం ఈనెల 28వ తేదీ విజయవాడలో జరిగే భూ బాధితుల రాష్ట్ర సదస్సుకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో భూముల ధరలు పెరిగాయని, నాయకులు దొంగ పట్టాలు సృష్టించి వందల ఎకరాలు దోచుకుంటున్నారని, దీనికి పరాకాష్ట సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్లు తగలబెట్టడం అని, రాజకీయనాయకులు భూ కబ్జాలకు పాల్పడుతూ పేదలను అపహాస్యం పాలు చేస్తున్నారని పేదల ఆక్రమణలో ఉన్న ఇళ్ల స్థలాలు, పొలాలు, వారి పేరున పట్టాలు ఇచ్చి పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నాయకులకు కబ్జాలు చేయడానికి పార్టీలతో పనిలేదని, ఎవరికైనా ఎన్నికల సమయంలో మాత్రం అధిక ధరలు గుర్తుకొస్తాయని, మిగిలిన సమయంలో ఇవి గుర్తు రావని, ప్రభుత్వం ధరలను నియంత్రణ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి ఓ.ఎల్‌రావు, సీపీఐ నాయకులు షేక్ సైదా, తురగా లక్ష్మణరావు, రెహమాన్, అబ్దుల్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

విజయం లక్ష్యంగా కృషి చేయాలి : ఎమ్మెల్యే కొలికపూడి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: ప్రతి విద్యార్థి తాను అనుకున్న లక్ష్యం సాధించటంలో విజయం సాధించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక వికాస్ డిగ్రీ కళాశాలలో శనివారం జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి దూరదృష్టి, లక్ష్యసాధన, స్థిరమైన లక్ష్యం ఎంచుకుని, తాను అనుకున్న లక్ష్యసాధన దిశగా కష్టపడాలని సూచించారు. విస్సన్నపేటను విద్యాకేంద్రాలకు హబ్‌గా మార్చి, విద్యాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఉపాధి ఆధారిత విద్యాబోధనకు ప్రైవేటు విద్యాసంస్థలు ప్రాధాన్యం ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు. వికాస్ విద్యాసంస్థల చైర్మన్ నర్సిరెడ్డి కళాశాల ప్రగతిని వివరించారు. కార్యక్రమంలో వీరితో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు కోలాహలంగా వేడుకలు జరుపుకున్నారు.

బీసీ బాలికల హాస్టల్ అధికారిణికి అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారినిగా పదోన్నతి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని కూచిపూడివెనకబడిన తరగతుల బాలికల హాస్టల్ వెల్ఫేర్ అధికారిణి షేక్ ఆలియా బేగంకు అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ గా పదోన్నతి లభించింది. ఆమెను మచిలీపట్నం డివిజన్ ఆఫీసుకు పదోన్నతిపై బదిలీచేయడంతో కూచిపూడి ప్రభుత్వ వసతి గృహంనుంచిరిలీవైనారు. ఆమె కూచిపూడి లోని బిసి బాలికల హాస్టల్ వెల్ఫేర్ అధికారిణిగా 2011 అక్టోబర్ నెల చివరి వారంనుంచి గుడివాడ నుంచిడిప్యూటేషన్ పై విచ్చేసివిధులు నిర్వహిస్తూ 2019 జూన్ నెల నుంచి రెగ్యులర్ అధికారిణిగా కొనసాగారు. కొంతకాలం మొవ్వ లోని కళాశాలల బాలికలవసతిగృహం అధికారిణిగాకూడాఅదనపు బాధ్యతలతో కొనసాగారు. పదోన్నతి పై వెళ్లిన ఆమె ప్రస్తుతం కూచిపూడి హాస్టలుకు ఇన్చార్జి అధికారిణిగా కొనసాగుతున్నారు ఇదే విషయాన్ని ఆమె వెల్లడించారు.

కమిషనర్‌ని కలిసిన వాహబ్ ఖాన్

విశాలాంధ్ర-పెడన: పెడన పట్టణ పురపాలక సంఘ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మన్నెం గోపాలరావు కి పెడన పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వాహెబ్ ఖాన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

కిడ్నీ బాధితుల గోడు ప్రభుత్వానికి పట్టదా..

విశాలాంధ్ర-ఏ కొండూరు : ఎన్టీఆర్ జిల్లా ఏ కొండూరు మండలం మరో ఉద్దానంగా మారకముందే తక్షణమే చర్యలు తీసుకోవాలని సీపీఐ ఏ కొండూరు మండల పార్టీ కార్యదర్శి మేకల డేవిడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెక్కాడితే కానీ డొక్కాడని దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల ప్రజలు ఫ్లోరైడ్ సిలికాన్ ఖనిజ లవణాలతో కలుషితమైన నీరు తాగి కిడ్నీ వ్యాధి బారిన పడి ఇప్పటికే మండలంలో 300కు పైగా. కిడ్నీ మరణాలు సంభవించాయని డేవిడ్ ఆవేదన తెలిపారు. ఈనెల 27, 28, 29 తేదీలలో తిరువూరు నియోజకవర్గానికి శుద్ధి చేసిన కృష్ణాజలాలు పైప్ లైన్ ద్వారా అందించాలని డిమాండ్ చేస్తూ ఏ కొండూరు డయాలసిస్.సెంటర్ నుండి విజయవాడ కలెక్టరేట్ కార్యాలయం వరకు సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ఆధ్వర్యంలో పాదయాత్ర జరుగుతుందని డేవిడ్ తెలిపారు. ఈ పాదయాత్ర జయప్రదం కోరుతూ ఏ కొండూరు మండలంలో కిడ్నీ బాధిత ప్రాంతాలతో పాటు వ్యాధి సోకినఅన్ని గ్రామాలలో మైక్ ద్వారా ప్రచారం చేయుటకు సిపిఐ నాయకులతో కలిసి ప్రచార రథాన్ని ప్రారంభించారు. కిడ్నీ వ్యాధి బారిన పడిన ప్రతి రోగికి పదివేల రూపాయల పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని ముఖ్యంగా ప్రజలలో అవగాహన కల్పించాలని. బాధితులకు అంగన్వాడి సెంటర్ల ద్వారా న్యూట్రిషన్ ఫుడ్ అందించాలని చనిపోయిన కిడ్నీలోకి కుటుంబానికి పది లక్షల రూపాయలు ఎక్స్.గ్రేషియా ఇవ్వాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జరుగు ప్రజాఆరోగ్య పరిరక్షణ పాదయాత్రను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరుచూరి రాజేంద్ర బాబు ఏ ఐ వై ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు లంక గోవిందరాజులు. ముచ్చింతల వెంకటేశ్వర రావు. మేకల మోషే. ఎం.శ్రీను.ఎం.మహేష్ పాల్గొన్నారు.

చల్లపల్లి ఎస్ఐ గా సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి ఎస్ఐగా పీ ఎస్ వి సుబ్రహ్మణ్యం శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా చల్లపల్లి ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్న చిన్న బాబు బదిలీ కాగా ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలో విధులు నిర్వహిస్తున్న సుబ్రహ్మణ్యం చల్లపల్లికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు. నూతన ఎస్సై కు సిబ్బంది స్వాగతం పలికారు.

హంసలదీవిలో గల్లంతైన ముషారఫ్ మృతదేహం లభ్యం

విశాలాంధ్ర -గుడివాడ : ఈనెల 18వ తేదీన కోడూరు మండలం హంసలదీవి బీచ్ వద్ద సముద్రంలో గల్లంతయిన గుడివాడకు చెందిన యువకుడు అబ్దుల్ ముషారఫ్(21) మృతదేహం ఎట్టకేలకు లభ్యమయింది. గత ఆరు రోజులుగా మృతదేహం కోసం ప్రత్యేక బోట్లలో గాలింపు చర్యలు చేపట్టగా శుక్రవారం రాత్రి బందరు మండలం కె.పి టి పాలెం వద్ద ముషారఫ్ మృతదేహం కనిపించినట్లు కోడూరు ఎస్సై పి.శిరీష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మృతదేహాన్ని పంచనామా అనంతరం పోస్టుమార్టం చేసి బాధిత కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్లు ఎస్సై తెలిపారు.

CHANGE OF NAME

I, **MATTAPARTHI SRUJANI** (Old Name) W/o. Mattaparthi Ramesh, R/o. Flat No. G-5, Sands Green Fields, Near Ramalayam, Tadigadapa, Krishna Dist.-521 137, A.P. I have changed my name as **PECHETTI SRUJANI** (New Name) W/o. Mattaparthi Ramesh. Here after my name is known as **PECHETTI SRUJANI.**

దస్తావేజులు పోయినవి

నేను అనగా వి.వెంకటేశ్వరరావు, తండ్రి (లేటు) గోపాలస్వామి చెందిన స్థిరాస్తి అనగా, విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామం సర్వే నెం.**572/1** గల చ॥గ॥ **484**కు చెందిన లింకు డాక్యుమెంటు ఒరిజినల్ దస్తావేజు నెం. **7246/1987**ను తేదీ **20-08-2024** ఉదయం ఫొటోస్టాట్ తీయుటకు సింగ్‌నగర్ డాబా కొట్టు సెంటర్‌కు వెళ్ళుచుండగా డాక్యుమెంటు కవరు గల దస్తావేజుల సంచి పడిపోయినది. సదరు పైన తెలిపిన దస్తావేజు రిత్యా ప్రత్యేక్షంగా మరియు పరోక్షంగా ఎటువంటి అన్యాక్రాంతములు జరిగిననూ చట్టరీత్యా సివిల్ మరియు క్రిమినల్ చర్యలుకు బాధ్యత వహించవలసి ఉంటుంది అని తెలియజేస్తున్నాము. పై తెలిపిన దస్తావేజులు ఎవరికైన దొరికినచో ఈ క్రింది చిరునామాకు తెలియపరచవలెను.

వి.వెంకటేశ్వరరావు
డోర్.నెం. 14-16సి, నియర్ టి.పి.సి.
నున్న, విజయవాడ- 521212
సెల్ : 99484 52226, 88861 88877

మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నెం.203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య, కార్పొరేట్ పార్క్ అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070

రీజినల్ కార్యాలయం: H.No.54-15-1/2D, 4వ అంతస్థు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలని, గుణదల, NH-5వ రోడ్డు, విజయవాడ-520008

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు-2002 పరిధిలో ఈ క్రింది సంతకందారు మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇప్పటి నుండి MRHFL గా పరిగణించునది), కార్పొరేట్ ఆఫీస్ యూనిట్ నెం:203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్ అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్ రోడ్, కుర్లా (పశ్చిమ) ముంబై-400 070, మహారాష్ట్ర, ఇండియా వద్ద మరియు బ్రాంచి చిరునామ: డోర్ నెం.54-15-1/2డి, 4వ అంతస్థు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలని, గుణదల, యన్‌హెచ్-5వ రోడ్డు, విజయవాడ-520008 వద్ద కలిగియున్న సంస్థ అధీకృత అధికారిగా మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 3వ రూలుతో కూడిన సదరు చట్టం 13(12) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలతో ఈ క్రింది ప్రతి ఖాతాకు ఎదురుగా సూచించిన మొత్తమును చెల్లించవలసినదిగా సంబంధిత రుణగ్రహీత/లును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగా ప్రతి ఖాతా ఎదురుగా తెలిపిన తేదీలలో డిమాండ్ నోటీసు/లు జారీ చేసినారు. రుణగ్రహీత/లు సదరు మొత్తమును తిరిగి చెల్లింపు చేయుటలో విఫలమైనారు. కనుక రుణగ్రహీత/లుకు మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియచేయునది ఏమనగా సదరు చెప్పిన నియమావళి యొక్క రూలు 8 తో కూడిన సదరు చట్టం 13 (4) విభాగం పరిధిలో అతనికి / ఆమెకు సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తి / ఆస్తులను క్రింది సంతకందారు ప్రతి ఖాతా ఎదురుగా తెలిపిన తేదీన స్వాధీన పరచుకొనినారు. రుణగ్రహీత / లుకు ప్రత్యేకంగాను మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు అట్టి లావాదేవీలు ఏవైనను మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి లోను అగ్రిమెంటు ప్రకారం చెల్లించవలసిన మొత్తము మరియు అందుపై వడ్డీ చెల్లింపునకు లోబడి మాత్రమే నిర్వర్తించవలెను. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు సదరు చట్టం 13వ విభాగం (8)వ ఉప-విభాగం నియమావళి పరిధిలో తగిన సమయం లభించునని రుణగ్రహీతలకు సూచించటమైనది.

వ.నెం.1, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESNRS00935560/**1198899,** రుణగ్రహీత / **సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామ:-** చిలకా ప్రభుదాసు, తండ్రి: చిన గురవయ్య, చిలకా ప్రేమ కుమారి, భర్త: ప్రభుదాసు, ఆర్‌యస్ నెం.305, డి.నెం.9-112, గుండ్లపల్లి గ్రామం, నకరికల్లు మండలం, గుంటూరు జిలా, ఎ.పి-522615, కండ్లకుంట కోటేశ్వరరావు, తండ్రి: ఏడు కొండలు, ఆర్‌యస్ నెం.305, డి.నెం.16, గుండ్లపల్లి గ్రామం, నకరికల్లు మండలం, గుంటూరు జిలా, ఎ.పి-522615. **డిమాండ్ నోటీసు తేది:** 15-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,32,526/- (ఒక లక్ష ముప్పైరెండువేల ఐదువందల ఇరవైఆరు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**19-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, గుంటూరు జిల్లా, నకరికల్లు మండలం, గుండ్లపల్లి గ్రామం, డి.నెం.9-112, ఆర్‌యస్ నెం.305లోని 1216 చ॥అడుగుల ఆస్థికి **హద్దులు:** పడమర: సి. పెద్దగురవయ్య ఇల్లు, తూర్పు: సి. భాస్కరరావు గారి ఇల్లు, దక్షిణం: పంచాయితి రోడ్డు, ఉత్తరం: జి. రామిరెడ్డి గారి భూమి.

వ.నెం.2, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESNRS01073497/**1408486,** రుణగ్రహీత / **సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామ:-** శ్రీ బండి నాగార్జున, తండ్రి: చిన్నయ్య, శ్రీమతి బండి అరుణ, భర్త:నాగార్జున, శ్రీమతి జెమ్మి మేరి, భర్త: నాగేశ్వరరావు, ఆర్‌యస్ నెం.336ఎ-ఎ, అసెస్‌మెంట్ నెం.645, చర్చి దగ్గర, యస్‌సి కాలని, గోరిజవోలు, నాదెండ్ల, గుంటూరు, ఎ.పి-522601, శ్రీ గారపాటి సుధాకర్, తండ్రి: నీలాంబరం, ఆర్‌యస్ నెం.336ఎ-ఎ, డోర్ నెం.3-67-2, చర్చి దగ్గర, యస్‌సి కాలని, గోరిజవోలు, నాదెండ్ల, గుంటూరు, ఎ.పి-522601. **డిమాండ్ నోటీసు తేది:** 15-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,54,159/- (ఒక లక్ష యాభైనాలుగువేల నూటయాభైతొమ్మిది రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**19-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, గుంటూరు, నాదెండ్ల, గోరిజవోలు, యస్‌సి కాలని, చర్చి దగ్గర, అసెస్‌మెంట్ నెం.645, ఆర్‌యస్ నెం.336ఎ-ఎలోని 1386 చ॥అడుగుల ఆస్థికి **హద్దులు:** పడమర: రోడ్డు, తూర్పు: కె.సాంబయ్య, దక్షిణం: పి. వెంకాయమ్మ, ఉత్తరం: జి. సుబ్బాయమ్మ.

వ.నెం.3, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESPID01100347/**1459664,** రుణగ్రహీత / **సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామ:-** శ్రీ కుక్కమూడి కోటేశ్వరరావు, తండ్రి: యలమంద, శ్రీ కుక్కమూడి ప్రసాద్, తండ్రి: నాసరయ్య, శ్రీమతి కుక్కమూడి ఇందిరా ప్రియదర్శిని, భర్త: కోటేశ్వరరావు, ఆర్‌యస్ నెం.881/బి, డోర్ నెం.1-34డి, మూటుకూరు గ్రామం, దుర్గి మండలం, గుంటూరు జిల్లా, గుంటూరు-పిడుగురాళ్ళ, ఎ.పి-522612, శ్రీ పులిమేల మాణిక్యాలరావు, తండ్రి: ఏసయ్య, డోర్ నెం.1-1/ఎ-3-117, మూటుకూరు గ్రామం, దుర్గి మండలం, గుంటూరు జిల్లా, గుంటూరు-పిడుగురాళ్ళ, ఎ.పి-522612. **డిమాండ్ నోటీసు తేది:** 15-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,52,525/- (ఒక లక్ష యాభైరెండువేల ఐదువందల ఇరవైఐదు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**20-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, గుంటూరు-పిడుగురాళ్ళ, దుర్గి మండలం, మూటుకూరు గ్రామం, డోర్ నెం.1-34డి, ఆర్‌యస్ నెం.881/బి లోని 1116 చ॥అడుగుల ఆస్థికి **హద్దులు:** పడమర: పులిమేల రోశయ్య గారి ఇల్లు, తూర్పు: పంచాయితీ రోడ్డు, దక్షిణం: పంచాయితీ రోడ్డు, ఉత్తరం: కుక్కమూడి ప్రసాద్ గారి ఇల్లు.

వ.నెం.4, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESPID01075257/**1407892,** రుణగ్రహీత / **సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామ:-** శ్రీ కుక్కమూడి గురవయ్య, తండ్రి: నాసరయ్య, శ్రీమతి కుక్కమూడి దనమ్మ, భర్త: గురవయ్య, శ్రీ కుక్కమూడి అశోక్, తండ్రి: గురవయ్య, ఆర్‌యస్ నెం.881/బి, డోర్ నెం.1-34/బి, మూటుకూరు గ్రామం, దుర్గి మండలం, గుంటూరు జిల్లా, గుంటూరు-పిడుగురాళ్ళ, ఎ.పి-522612, శ్రీ పులిమేల నాగశేషు, తండ్రి: ధనం, డోర్ నెం.2-222/3, మూటుకూరు గ్రామం, దుర్గి మండలం, గుంటూరు జిల్లా, గుంటూరు-పిడుగురాళ్ళ, ఎ.పి-522612. **డిమాండ్ నోటీసు తేది:** 15-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,44,612/- (ఒక లక్ష నలభైనాలుగువేల ఆరువందల పన్నెండు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**20-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, గుంటూరు-పిడుగురాళ్ళ, దుర్గి మండలం, మూటుకూరు గ్రామం, డోర్ నెం.1-34/బి, ఆర్‌యస్ నెం.881/బి లోని 341 చ॥అడుగుల ఆస్థికి **హద్దులు:** పడమర: పులిమేల రోశయ్య గారి ఇల్లు, తూర్పు: పంచాయితీ రోడ్డు, దక్షిణం: కుక్కమూడి కోటయ్య గారి ఇల్లు, ఉత్తరం: కుక్కమూడి ప్రసాద్ గారి ఇల్లు.

వ.నెం.5, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESTIU01065811/**1394366,** రుణగ్రహీత / **సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామ:-** శ్రీ వంగురు కిషోర్, తండ్రి: ముసలయ్య, సర్వే నెం.210/9, సమీప డోర్ నెం.3-19డి, చర్చి దగ్గర, మల్లెల, తిరువూరు, కృష్ణా, ఎ.పి-521235, శ్రీమతి వంగురు తేజశ్వి, భర్త: కిషోరు, డోర్ నెం.3-19డి, చర్చి దగ్గర, మల్లెల, తిరువూరు, కృష్ణా, ఎ.పి-521235, శ్రీ గోసు వెంకటేశ్వరరావు, తండ్రి: ఆదినారాయణ, డోర్ నెం.3-57సి, చర్చి దగ్గర, మల్లెల, తిరువూరు, కృష్ణా, ఎ.పి-521235. **డిమాండ్ నోటీసు తేది:** 15-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,09,790/- (ఒక లక్ష తొమ్మిదివేల ఏడువందల తొంభై రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**20-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, కృష్ణా, తిరువూరు, మల్లెల, చర్చి దగ్గర, సమీప డోర్ నెం.3-19డి, సర్వే నెం.210/9లోని ల్యాండ్ ఏరియా 202 చ॥మీ॥ల బిల్టప్ ఏరియా 23 చ॥అడుగులు గల ఆస్థికి **హద్దులు:** ఉత్తరం: జుంజునూరి బుచ్చయ్య గారి ఇల్లు, దక్షిణం: జుంజునూరి జయరాజు గారి ఇల్లు, తూర్పు: పంచాయితి రోడ్డు, పడమర: ఖాళీ స్థలం.

వ.నెం.6, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESTIU01061019/**1385788,** రుణగ్రహీత / **సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామ:-** శ్రీ వంగురు నాగయ్య, తండ్రి: జమలయ్య, సర్వే నెం.202/7, సమీప డోర్ నెం.1-73/2ఎ, చర్చి దగ్గర, మల్లెల, తిరువూరు, కృష్ణా, ఎ.పి-521235, శ్రీమతి కోట ధనలక్ష్మీ, భర్త: నాగయ్య, సర్వే నెం.202/7, సమీప డోర్ నెం.1-73/2ఎ, చర్చి దగ్గర, మల్లెల, తిరువూరు, కృష్ణా, ఎ.పి-521235, శ్రీ వంగురు ఆదియ్య, తండ్రి: ముత్తయ్య, డోర్ నెం.4-17, చర్చి దగ్గర, మల్లెల, తిరువూరు, కృష్ణా, ఎ.పి-521235. **డిమాండ్ నోటీసు తేది:** 15-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,24,363/- (ఒక లక్ష ఇరవైనాలుగువేల మూడువందల అరవైమూడు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**20-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, కృష్ణా, తిరువూరు, మల్లెల, చర్చి దగ్గర, సమీప డోర్ నెం.1-73/2ఎ, సర్వే నెం.202/7 లోని ల్యాండ్ ఏరియా 202 చ॥మీ॥ల బిల్టప్ ఏరియా 55 చ॥అడుగులు గల ఆస్థికి **హద్దులు:** ఉత్తరం: పంచాయితి రోడ్డు, దక్షిణం: వంగురు కాంతారావు గారి ఇల్లు, తూర్పు: పంచాయితి రోడ్డు, పడమర: కొమ్ము అప్పారావు గారి ఇల్లు.

వ.నెం.7, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESTIU01074268/**1407771,** రుణగ్రహీత / **సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామ:-** శ్రీ గోపిదేశి తిరపతి వెంకయ్య, తండ్రి: చింతయ్య, సర్వే నెం.210/9, సమీప డోర్ నెం.3-67, చర్చి దగ్గర, మల్లెల, తిరువూరు, కృష్ణా, ఎ.పి-521235, శ్రీమతి గోపిదేవి శ్రీలక్ష్మీ, భర్త: తిరపతి వెంకయ్య, సర్వే నెం.210/9, సమీప డోర్ నెం.3-67, చర్చి దగ్గర, మల్లెల, తిరువూరు, కృష్ణా, ఎ.పి-521235, శ్రీ ముత్తమాల వెంకటేశ్వరరావు, తండ్రి: నాగేశ్వరరావు, డోర్ నెం.3-3, చర్చి దగ్గర, మల్లెల, తిరువూరు, కృష్ణా, ఎ.పి-521235. **డిమాండ్ నోటీసు తేది:** 15-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,11,826/- (ఒక లక్ష పదకొండువేల ఎనిమిదివందల ఇరవైఆరు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**20-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, కృష్ణా, తిరువూరు, మల్లెల, చర్చి దగ్గర, సమీప డోర్ నెం.3-67, సర్వే నెం.210/9 లోని ల్యాండ్ ఏరియా 161 చ॥మీ॥ల బిల్టప్ ఏరియా 53 చ॥అడుగులు గల ఆస్థికి **హద్దులు:** ఉత్తరం: నారాయణపు వెంకట్రావు గారి ఇల్లు, దక్షిణం: పంచాయితి రోడ్డు, తూర్పు: గోపిదేశి వెంకమ్మ గారి ఇల్లు, పడమర: యలగాని సావిత్రి గారి ఇల్లు.

వ.నెం.8, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESTIU01079453/**1419138,** రుణగ్రహీత / **సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామ:-** శ్రీ ఈదుపులపాటి రవి, తండ్రి: ఇస్సాకు, సర్వే నెం.210/9, సమీప డోర్ నెం.3-18సి, చర్చి దగ్గర, మల్లెల, తిరువూరు, కృష్ణా, ఎ.పి-521235, శ్రీమతి ఈదుపులపాటి జ్యోతి, భర్త: రవి, సర్వే నెం.210/9, సమీప డోర్ నెం.3-18సి, చర్చి దగ్గర, మల్లెల, తిరువూరు, కృష్ణా, ఎ.పి-521235, శ్రీ జుంజునూరు నవీన్, తండ్రి: చిన వెంకట్, డోర్ నెం.3-18, చర్చి దగ్గర, మల్లెల, తిరువూరు, కృష్ణా, ఎ.పి-521235. **డిమాండ్ నోటీసు తేది:** 15-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,25,664/- (ఒక లక్ష ఇరవైఐదువేల ఆరువందల అరవైనాలుగు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**20-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, కృష్ణా, తిరువూరు, మల్లెల, చర్చి దగ్గర, సమీప డోర్ నెం.3-18సి, సర్వే నెం.210/9 లోని ల్యాండ్ ఏరియా 110 చ॥మీ॥ల బిల్టప్ ఏరియా 41 చ॥అడుగులు గల ఆస్థికి **హద్దులు:** ఉత్తరం: పంచాయితి రోడ్డు, దక్షిణం: పీరలపాటి పుల్లయ్య గారి ఇల్లు, తూర్పు: ప్రత్తిపాటి శ్రీను గారి ఇల్లు, పడమర: ప్రత్తిపాటి ధనమ్మ గారి ఇల్లు.

వ.నెం.9, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESNUZ00841902/**1039868,** రుణగ్రహీత / **సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామ:-** శ్రీ పసుపులేటి మాధవరావు, తండ్రి: వెంకటేశ్వరరావు, సర్వే నెం.131/4, సమీప డోర్ నెం.4-133, యంపి స్కూల్ దగ్గర, వినగడప, గంపలపూడెం, విజయవాడ-నూజివీడు, ఎ.పి-521403, శ్రీమతి పసుపులేటి విష్ణు ప్రియ, భర్త: మాధవరావు, సర్వే నెం.131/4, సమీప డోర్ నెం.4-133, యంపి స్కూల్ దగ్గర, వినగడప, గంపలపూడెం, విజయవాడ-నూజివీడు, ఎ.పి-521403, శ్రీ పుచ్చకాయల శ్రీనివాసరావు, తండ్రి: వెంకటేశ్వరరావు, సమీప డోర్ నెం.4-52/1, యంపి స్కూల్ దగ్గర, వినగడప, గంపలపూడెం, విజయవాడ-నూజివీడు, ఎ.పి-521403. **డిమాండ్ నోటీసు తేది:** 15-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,08,136/- (ఒక లక్ష ఎనిమిదివేల నూటముప్పైఆరు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**21-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, కృష్ణా, గంపలపూడెం, వినగడప, యంపి స్కూల్ దగ్గర, సమీప డోర్ నెం.4-133, సర్వే నెం.131/4 లోని ల్యాండ్ ఏరియా 183 చ॥మీ॥ల బిల్టప్ ఏరియా 47 చ॥అడుగులు గల ఆస్థికి **హద్దులు:** ఉత్తరం: పంచాయితి రోడ్డు, దక్షిణం: పసుపులేటి ఆదియ్య గారి ఇల్లు, తూర్పు: పంచాయితి రోడ్డు, పడమర: షేక్ ఖాన్ సాబ్ గారి ఇల్లు.

వ.నెం.10, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESTIU00984573/**1263217,** రుణగ్రహీత / **సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామ:-** శ్రీ పల్లపు అమరయ్య, తండ్రి: వెంకటేశ్వర్లు, సర్వే నెం.166/6, సమీప డోర్ నెం.2-108, స్కూల్ దగ్గర, అమ్మిరెడ్డిగూడం, పెదకొమిర, గంపలపూడెం, కృష్ణ, ఎ.పి-521403, శ్రీమతి పల్లపు భాగ్యలక్ష్మీ, భర్త: అమరయ్య, సర్వే నెం.166/6, సమీప డోర్ నెం.2-108, స్కూల్ దగ్గర, అమ్మిరెడ్డిగూడం, పెదకొమిర, గంపలపూడెం, కృష్ణ, ఎ.పి-521403, శ్రీ గుంజి రవి, తండ్రి: వెంకటేశ్వర్లు, డోర్ నెం.2-110, స్కూల్ దగ్గర, అమ్మిరెడ్డిగూడం, పెదకొమిర, గంపలపూడెం, కృష్ణ, ఎ.పి-521403. **డిమాండ్ నోటీసు తేది:** 15-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,33,022/- (ఒక లక్ష ముప్పైమూడువేల ఇరవైరెండు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**21-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, కృష్ణా, గంపలపూడెం, పెదకొమిర, అమ్మిరెడ్డిగూడం, స్కూల్ దగ్గర, సమీప డోర్ నెం.2-108, సర్వే నెం.166/6 లోని ల్యాండ్ ఏరియా 167 చ॥మీ॥ల బిల్టప్ ఏరియా 37 చ॥అడుగులు గల ఆస్థికి **హద్దులు:** ఉత్తరం: నడక దారి, దక్షిణం: పల్లపు తిరుపతయ్య గారి ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: పల్లపు వెంకమ్మ గారి ఇల్లు.

వ.నెం.11, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESNUZ00974745/**1234145,** రుణగ్రహీత / **సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామ:-** శ్రీ పాగల ఆంజనేయులు, తండ్రి: పిచ్చయ్య, సర్వే నెం.202/2, సమీప డోర్ నెం.3-51, గుడి దగ్గర, చీమలపాడు, ఎ.కొండూరు, విజయవాడ-తిరువూరు, ఎ.పి-521227, శ్రీమతి పాగల ఆదిలక్ష్మీ, భర్త: పిచ్చయ్య, సర్వే నెం.202/2, సమీప డోర్ నెం.3-51, గుడి దగ్గర, చీమలపాడు, ఎ.కొండూరు, విజయవాడ-తిరువూరు, ఎ.పి-521227, శ్రీ పాగల పిచ్చయ్య, తండ్రి: రాఘవులు, సర్వే నెం.202/2, సమీప డోర్ నెం.3-51, గుడి దగ్గర, చీమలపాడు, ఎ.కొండూరు, విజయవాడ-తిరువూరు, ఎ.పి-521227, శ్రీ ఉమ్మడి కొండలరావు, తండ్రి: కోటయ్య, డోర్ నెం.3-83/3, గుడి దగ్గర, చీమలపాడు, ఎ.కొండూరు, విజయవాడ-తిరువూరు, ఎ.పి-521227. **డిమాండ్ నోటీసు తేది:** 09-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,51,445/- (ఒక లక్ష యాభైఒక్కవెయ్యి నాలుగువందల నలభైఐదు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**21-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, కృష్ణా, ఎ.కొండూరు, చీమలపాడు, గుడి దగ్గర, సమీప డోర్ నెం.3-51, సర్వే నెం.202/2 లోని ల్యాండ్ ఏరియా 96 చ॥మీ॥ల బిల్టప్ ఏరియా 41 చ॥అడుగులు గల ఆస్థికి **హద్దులు:** ఉత్తరం: మరీదు వెంకయ్య గారి ఇల్లు, దక్షిణం: చిన్నం కనకయ్య గారి ఇల్లు, తూర్పు: పంచాయితి రోడ్డు, పడమర: తుళ్ళూరి రామారావు గారి ఇంటి భూమి.

వ.నెం.12, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESTIU01063285/**1390662,** రుణగ్రహీత / **సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామ:-** శ్రీ కొండ వెంకటేశ్వరరెడ్డి, తండ్రి: కోటిరెడ్డి, సర్వే నెం.160/8, సమీప డోర్ నెం.1-144, చర్చి దగ్గర, గంపలగూడెం, కృష్ణా, ఎ.పి-521403, శ్రీమతి కొండ లక్ష్మీదేవి, భర్త: వెంకటేశ్వరరెడ్డి, సర్వే నెం.160/8, సమీప డోర్ నెం.1-144, చర్చి దగ్గర, గంపలగూడెం, కృష్ణా, ఎ.పి-521403, శ్రీ కొండ వెంకటరాజశేఖర్, తండ్రి: వెంకటేశ్వరరెడ్డి, సర్వే నెం.160/8, సమీప డోర్ నెం.1-144, చర్చి దగ్గర, గంపలగూడెం, కృష్ణా, ఎ.పి-521403, శ్రీ పసుపులేటి సురేష్, తండ్రి: కోటయ్య, డోర్ నెం.2-137, చర్చి దగ్గర, గంపలగూడెం, కృష్ణా, ఎ.పి-521403. **డిమాండ్ నోటీసు తేది:** 15-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,64,851/- (ఒక లక్ష అరవైనాలుగువేల ఎనిమిదివందల యాభైఒకటి రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**21-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, కృష్ణా, గంపలగూడెం, చర్చి దగ్గర, సమీప డోర్ నెం.1-144, సర్వే నెం.202/2 లోని ల్యాండ్ ఏరియా 74 చ॥మీ॥ల బిల్టప్ ఏరియా 31 చ॥అడుగులు గల ఆస్థికి **హద్దులు:** ఉత్తరం: కొండ నాగిరెడ్డి గారి ఇల్లు, దక్షిణం: పంచాయితి రోడ్డు, తూర్పు: అల్లు కృష్ణారెడ్డి గారి ఇల్లు, పడమర: అల్లు మోహన్‌రెడ్డి గారి ఇల్లు.

వ.నెం.13, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESTIU00942366/**1180996,** రుణగ్రహీత / **సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామ:-** శ్రీ దండుగుల శివ శంకర్, తండ్రి: రాజు, సర్వే నెం.366/3, సమీప డోర్ నెం.7-31, మసీదు దగ్గర, చైతన్య నగర్, ఎ.కొండూరు, విజయవాడ-తిరువూరు, ఎ.పి-521181, శ్రీమతి దండుగుల నాగమణి, భర్త: శివ శంకర్, సర్వే నెం.366/3, సమీప డోర్ నెం.7-31, మసీదు దగ్గర, చైతన్య నగర్, ఎ.కొండూరు, విజయవాడ-తిరువూరు, ఎ.పి-521181, శ్రీ కోయ మొహ్మద్, తండ్రి: అహ్మద్, డోర్ నెం.3-81-83, చర్చి దగ్గర, ఎ.కొండూరు, విజయవాడ-తిరువూరు, ఎ.పి-521181, **డిమాండ్ నోటీసు తేది:** 09-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.2,04,554/- (రెండులక్షల నాలుగువేల ఐదువందల యాభైనాలుగు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**21-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, కృష్ణా, ఎ.కొండూరు, చైతన్య నగర్, మసీదు దగ్గర, సమీప డోర్ నెం.7-31, సర్వే నెం.366/3 లోని ల్యాండ్ ఏరియా 101 చ॥మీ॥ల బిల్టప్ ఏరియా 46 చ॥అడుగులు గల ఆస్థికి **హద్దులు:** ఉత్తరం: మట్టి రోడ్డు, దక్షిణం: రంగస్వామి లక్ష్మీ గారి ఇల్లు, తూర్పు: దండుగుల సూర్యకాంతారావు గారి ఇల్లు, పడమర: హైవే రోడ్డు.

స్థలం: విజయవాడ — **సం/- అధీకృత అధికారి**

తేది: 19-08-2024 — **M/s. మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

శ్రీకృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-కూచిపూడి : శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఈ ఏడాది రెండు రోజులు పాటు నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఈనెల 26వ తేదీన అష్టమితిధి గల సోమవారం నిర్వహించే శ్రీ కృష్ణాష్టమి వేడుకలకు మొవ్వ మండలంలోని పలు దేవాలయాలు ముస్తాబవున్నాయి. అలాగే కృష్ణుడు జన్మించిన రోహిణి నక్షత్రంతో కూడిన అష్టమి(మిగులు) మంగళవారం నాడు కొంతమంది చేసుకోవడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఆధ్యాత్మిక కేంద్రమైన పెదముత్తేవి శ్రీ కృష్ణాష్టమి లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు 27వతారీకు మంగళవారం నిర్వహించనున్నట్లుముముక్షు జన మహాపీఠాధిపతులు ముఖ్య గౌరకృష్ణ గురూజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో గోపూజ, ప్రత్యేక పూజలు, ఉట్టికొట్టేకార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు.

యేసయ్య కుటుంబానికి అండగా ఉంటాం



విశాలాంధ్ర-ఏ కొండూరు: ఏ కొండూరు మండలం అట్ల ప్రగడ గ్రామానికి చెందిన మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు వెంపాటి యేసయ్య రెండు నెలల క్రితం కరెంట్ షాక్ తో మరణించగా విషయం తెలుసుకున్న జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొలియా శెట్టి శ్రీకాంత్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జన సైనికుని కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేశారు. చీమలపాడులో జరిగిన ఈ కార్యక్రమంలో శనివారం బియ్యం, నూనె పప్పు నిత్యవసర సరుకులు తిరువూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ కొండూరు మండల జనసేన పార్టీ నాయకులు చిరంజీవి యువత జిల్లా జాయింట్ సెక్రెటరీ గూడవల్లి నరసింహారావు, తూముకొండ బాబు, కేశ్యా తండా జన సైనికుడు భూక్యా వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అంతరిక్ష దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర-కూచిపూడి : జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా కృష్ణాజిల్లాలోని మొవ్వ శ్రీ మండవకనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయిలో పోస్టర్ ప్రెజెంటేషన్ పోటీలు నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి తాహేరాసుల్తానా ఆదేశాలతో నిర్వహించిన ఈ పోటీలలో టీ జ్ఞాన శ్రీవల్లి (నిడుమోలు జడ్పీ హైస్కూల్), ఎస్. లిల్లమ్మ (కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర ఓరియంటల్ జిల్లా పరిషత్ హైస్కూల్) ఎం.స్నేహజ (గుడివాడ, ఫాదర్ బియాంకి.ఇంగ్లీష్ మీడియం హైస్కూల్)లో వరసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ జాకీర్, జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఆర్ శ్యామసుందర్.బహుమతులు చేశారు. చంద్రయాన్-3 విజయవంతంగా చంద్రమండలంలో దిగిన సందర్భంగా కొనసాగుతున్న జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు సందర్భంగా ఈ ఎగ్జిబిషన్ నిర్వహించినట్లు పాఠశాల హెచ్ఎం ఎస్ శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాధవి అధ్యక్షతన బి.ఎస్.సి మూడవ సంవత్సరం (కంప్యూటర్) విద్యార్థులకు 'చంద్రయాన్ అంతరిక్షంలో భారతదేశ పాత్ర'అంశంపై నిర్వహించిన చర్చలలో విద్యార్థినిలు వైష్ణవి, పావని, అమలోద్భావిపత్రాలు సమర్పించారు.

విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉంది: మంత్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : బాపట్ల కేంద్రీయ విద్యాలయం విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని, మెరుగైన వైద్యం అందించాలని డీఎంహెచ్ఓతో మాట్లాడినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఘటనపై వెంటనే స్పందించి వైద్యులకు తగిన ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. గుంటూరులోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా కార్యశాల అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్ అధ్యక్షతన శనివారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సమావేశ అనంతరం మీడియాతో మాట్లాడారు. కొత్త మెడికల్ కాలేజీల్లో ఫ్యాకల్టీ సమస్య ఎక్కువగా ఉందని, ఎన్ఎంసీ కొత్త మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్స్ అనుమతి ఇవ్వడం లేదన్నారు. అన్ని చర్యలు తీసుకుని అడ్మిషన్స్ వచ్చేలా చేస్తామని మంత్రి అన్నారు. తొలుత జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సిద్ధాంత ప్రాతిపదికన సభ్యత్వ నమోదు చేసే పార్టీ బీజేపీ అని అన్నారు. మిస్డ్ కాల్, నమో యాప్, క్యూఆర్ కోడ్ ద్వారా సభ్యత్వ నమోదు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వల్లూరు జయప్రకాష్ నారాయణ, రామకృష్ణారెడ్డి, పాలపాటి రవికుమార్, చెరుకూరి తిరుపతిరావు, భీమినేని చంద్రశేఖర్, యశ్వంత్, యడ్లపాటి స్వరూపరాణి, శనక్కాయల అరుణ, పాటిబండ్ల రామకృష్ణ, కొక్కెర శ్రీనివాస్, కుమార్ గౌడ్, సుబ్బారావు, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

భాష్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర- గుంటూరు సిటీ: చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో భాష్యం విద్యాసంస్థల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు అంబరాన్నంటాయి. శనివారం ముందస్తు వేడుకల్లో భాగంగా జరిగిన పలు కార్యక్రమాలు కనువిందు చేశాయి. శ్రీకృష్ణుని జన్మవృత్తాంతం, శ్రీకృష్ణ లీలను కళ్లకు కట్టినట్లుగా చిన్నారులు ప్రదర్శించారు. సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ కృష్ణ పాదాల ముగ్గులు పెట్టడం, ఉట్టి కొట్టడం వంటి కార్యక్రమాలు అలరించాయి. భాష్యం మెయిన్ క్యాంపస్ లిటిల్ ఛాంప్స్, బ్లూమ్స్, టాడ్లర్స్, సాంబశివపేట, ఆర్టీసీ కాలనీ, పట్టాభిపురం, ఎన్ జిఎన్ కాలనీ, ఎన్ జిఓ కాలనీ, నగరాలు, భాష్యం ఇతర బ్రాంచీలలో జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకల్లో పాల్గొన్న భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ చిన్ననాటి నుండే మన సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు మన పండుగలు వాటి ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ ఇలా వేడుకల రూపంలో నిర్వహించడం ద్వారా మన సంప్రదాయాలపై విద్యార్థుల్లో గౌరవ భావం పెరుగుతుందన్నారు. ఆయా క్యాంపస్లలో జరిగిన కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్స్, క్యాంపస్ ఇన్చార్జ్లు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహిళల భద్రతకు కఠిన చట్టాలు చేయాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: మహిళల రక్షణకు ప్రత్యేక చట్టాలు చేయాలనీ డిమాండ్ చేస్తూ పల్నాడు జిల్లా నరసరావుపేట ఏంజెల్ టాకీస్ ధర్నా చౌక్ వద్ద నుండి పట్టణ ప్రధాన వీధుల్లో ఉద్యోగ సంఘాలు, జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో నిరసన క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ బొమ్మ దగ్గర మానవహారం ఏర్పాటు చేశారు. కోల్కతాలో జూనియర్ డాక్టర్ పై చోటు చేసుకున్న హత్యాచారాన్ని ఖండిస్తూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నరసరావుపేట రీజనల్ కార్యాలయం ఉద్యోగ సంఘాల నాయకులు మరియు జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో నిరసన క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్త్రీలను పూజించే దేశంలోనే స్త్రీల పై ఘోరమైన అత్యాచారాలు, హత్యలు చోటు చేసుకోవటం ఆందోళనకరమని, మహిళల భద్రతకు ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకురావటంతో పాటూ చట్టాలను పక్కాగా అమలు చేయాలని నాయకులు పేర్కొన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నరసరావుపేట మహిళా కార్యదర్శి చంద్రవల్లి, యూనియన్ బ్యాంక్ రీజనల్ కార్యదర్శి శ్రీను నాయక్, ఆఫీసర్ ఫెడరేషన్ కార్యదర్శి రాముడు, సమైక్యా ఆంధ్రప్రదేశ్ ముస్లిం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఎస్.కె. జిలాని మాలిక్, వివిధ బ్యాంకుల యూనియన్ నాయకులు,మహిళా ఉద్యోగుల నాయకులు ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కోనో కార్పస్ వృక్షాలు రక్షించండి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్లో విధ్వంసానికి గురి అవుతున్న కోనో కార్పస్ మొక్కలను రక్షించాలని, నరికివేతను ఆపాలని కోరుతూ జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, ప్రముఖ పర్యావరణ వేత్త, ఏఎన్యూ మాజీ బోటనీ ప్రొఫెసర్ కె.బయ్యపురెడ్డి, యోగి వేమన విశ్వవిద్యాలయ మాజీ వైస్ ఛాన్సలర్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ గౌరవ ప్రొఫెసర్ పర్యావరణ వేత్త ఎ.రామచంద్రా రెడ్డిలు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేశారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఈ పిల్ను స్వీకరించి 137-2024 నెంబర్ను కేటాయించినట్లు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. జాతీయ స్థాయి శాస్త్రవేత్తలతో, నిపుణులతో కమిటీ వేసి అధ్యయన నివేదికలను తెప్పించుకునే వరకు కోనో కార్పస్ చెట్లను నరకటంపై స్టే విధించాలని కోరినట్లు పేర్కొన్నారు. అశాస్త్రీయంగా అభూత కల్పనలతో విష ప్రచారం చేస్తూ బహుళ ప్రయోజనాలు గల కోనో కార్పస్ చెట్లను తొలగించిన వారిని గుర్తించి, వాల్టా చట్టం ప్రకారం నష్టపరిహారం వసూలు చేయాలని, ప్రత్యామ్నాయంగా మొక్కలను నాటించే విధంగా ఆదేశించాలని కోరారు. దాదాపు 40 దేశాలలో కోనో కార్పస్ వృక్షాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కోనో కార్పస్ చెట్ల నరికి వేతపై స్టే విధించాలని కోరారు. ప్రజాప్రయోజన వ్యాజ్యంలో నోటీసులను చీఫ్ సెక్రటరీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పెషల్ చీఫ్ సెక్రటరీ పర్యావరణ, ఫారెస్ట్, సైన్స్ అండ్ టెక్నాలజీ, కేంద్ర ప్రభుత్వ పర్యావరణ అటవీశాఖ సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కాకినాడ, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్లకు పంపడం జరిగిందని లక్ష్మణరెడ్డి వెల్లడించారు.

మృగాళ్లకు కఠిన శిక్షలు పడాలి : డాక్టరు స్వర్ణలతాదేవి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సమాజంలో మానవ మృగాళ్ళు ఆడవారిపై చేస్తున్న అత్యాచారాలకు కఠిన శిక్షలు పడాలని, ఉమెన్ ఎడ్యుకేషన్ సదన్ డైరెక్టర్ డాక్టర్ ఎం.స్వర్ణలతాదేవి అన్నారు. స్థానిక సంతోష్నగర్ ఆర్నాల్డ్ పౌలస్ ఆడిటోరియంలో జరిగిన మహిళలపై అత్యాచార ఘటనలపై క్రైస్తవ మహిళా కళాశాల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన మహిళా హక్కుల సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడారు. నేటి కాలంలో చిన్న పెద్ద తేడా లేకుండా ఆడవారిపై అఘాయిత్యాలు చేస్తున్నారు. ఆడవారిపై అత్యాచారాలు చేస్తే కఠిన శిక్షలు తప్పవని చట్టం భయం నిందితులకు ఉండేలా శిక్షలు అమలు పరచాలన్నారు. చట్టాలు ఎన్ని ఉన్నా మనిషిలో మానసిక పరివర్తనరావాలి. అప్పుడే సమాజంలో శాంతి సమాధానాలు వర్ధిల్లుతాయని స్వర్ణలతాదేవి పేర్కొన్నారు. కళాశాల కరస్పాండెంట్ ఎం.సత్యవాణి మాట్లాడుతూ బాల్యదినాల నుండి పిల్లలకు సహోదరభావం నేర్పించాలని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దీనమ్మ, కార్ప్ డిప్యూటీ డైరెక్టర్ టి.అమర్ నాథ్ మాట్లాడుతూ కలకత్తా వైద్య కళాశాలలో జరిగిన అత్యాచారం ప్రపంచాన్ని కుదిపేసిందని, ఈ దుర్ఘటనకు ప్రతి ఒక్కరూ నిరసన వ్యక్తం చేసి పోరాడాలని పిలుపునిచ్చారు. ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంత్ నేటి విపత్కర సమాజంలో ఆడపిల్లలు తీసుకోవలసిన జాగ్రత్త చర్యలు, పాటించవలసిన పద్ధతులు చార్ట్స్ రూపంలో విద్యార్థినులకు వివరించారు. కోల్కతా అత్యాచార ఘటన ఇతి వృత్తంగా చేసుకుని విద్యార్థినులు ప్రదర్శించిన నాటిక సభికులను ఆకట్టుకుంది.

అథ్లెటిక్స్‌కు నిర్మలా స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర-వినుకొండ: ఈనెల 23న గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో సౌత్ జోన్ అథ్లెటిక్స్ సెలక్షన్స్ జరిగాయి. ఈ పోటీలలో వినుకొండ నిర్మలా స్కూలు విద్యార్థులు బి.హర్ష (అండర్- 16) 60 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం, ఎ.వెంకటరెడ్డి (అండర్-14) 600 మీటరు పరుగు పందెంలో మూడవస్థానం సాధించారు. సెప్టెంబరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో బి.హర్ష పాల్గొంటారని సిస్టర్. సెలీన్ తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులను అథ్లెటిక్ కోచ్ డి.అశోక్, వ్యాయామ ఉపాధ్యాయులు పవన్ తదితరులు అభినందించారు.

జనసేన నూతన కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-తాడేపల్లి: పోలీస్ స్టేషన్ ఎదురుగా పట్టణ జనసేన పార్టీ నూతన కార్యాలయాన్ని పట్టణ అధ్యక్షులు అంబటి తిరుపతిరావు ఆధ్వర్యంలో ఆ పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడేపల్లి పట్టణంలో జనసేన కార్యాలయం ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఎంటిఎంసి అధ్యక్షులు మునగపాటి మారుతీరావు, గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, సీనియర్ నాయకులు శెట్టి రామకృష్ణ, లేళ్ళ సాయి నందన్, టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, జనసేన పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరావు, తాడేపల్లి మండల కార్యదర్శి చాముండేశ్వరి దేవి,టీడీపీ నాయకులు కేళి వెంకటేశ్వరావు, తోట సాంబశివరావు, అద్దంకి మురళీ, జనసేన నాయకులు దినేష్ చక్రవర్తి, మేకా నాని, వెంకటేశ్వరరావు, శివ జ్యోతి, మాదవి, బసరి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక టోకెన్ల కోసం బారులు

విశాలాంధ్ర-తుళ్లూరు: ఇసుక టోకెన్ల కోసం లారీ, ట్రాక్టర్ డ్రైవర్లు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద బారులు తీరారు. మండలంలోని లింగాయపాలెం, తాళ్లాయపాలెం ఇసుక స్టాక్ పాయింట్ల ఇసుకను లోడింగ్ చేయించుకునేందుకు శనివారం నుంచి తహసీల్దార్ కార్యాలయంలో టోకెన్లు ఇస్తున్నారు. దీంతో ట్రాక్టర్, లారీ డ్రైవర్లు క్యూ కట్టారు. కొంతమందికి రికమండేషన్ ద్వారా రెండు, మూడు టోకెన్లు ఒకేసారి రాస్తున్నారని మిగతావారు ఆరోపణలు చేస్తున్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర- తాడేపల్లి: కృష్ణ కెనాల్ రైల్వే గేట్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తిని (35) శనివారం రైలు ఢీ కొని మృతి చెందారు. సమాచారం అందుకున్న జీఆర్పీ సిఐ జి. అంజిబాబు, తాడేపల్లి ఎస్ఐ రమేష్, సిబ్బంది వచ్చి మృతదేహాన్ని పరిశీలించి గుర్తు తెలియని వ్యక్తి రైలు నుండి జారి పడిపోయివుంటాడని అతని వద్ద ఎటువంటి ఆధారాలు దొరకలేదని అతను బిస్కెట్ కలర్ ఫ్యాంటు, లైట్ స్కై బ్లూ కలర్ ఫుల్ హ్యాండ్ షర్ట్ ధరించి ఉన్నట్లు ఆచూకీ తెలిసిన వారు 9440627546, 9550523485 నెంబర్ లకు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు. మృతదేహాన్ని గుంటూరు గవర్నమెంట్ హాస్పటల్ మార్చురి నందు భద్రపరచి నట్లు జిఆర్పి సిఐ అంజి బాబు తెలిపారు.

ఫ్లెక్సీలు, బంకులు తొలగింపు

విశాలాంధ్ర, తెనాలి : పట్టణంలో ఆక్రమణల తొలగింపులో అధికారులు పక్షపాత వైఖరి అవలంభిస్తున్నారని పౌరులు అనుకునే లోగా తక్షణమే స్పందించిన మున్సిపల్ అధికారులు దీర్ఘకాలంగా తిష్ట వేసుకొని తమ స్వంత జాగీరులా వ్యాపార కార్యక్రమాలు నిర్వహిస్తున్న వివిధ షాపులను నేడు శనివారం తొలగింపు కార్యక్రమం మొదలుపెట్టారు. మున్సిపల్ ప్లానింగ్ అధికారి సుధాకర్ మాట్లాడుతూ తమకు ఆక్రమణదారుల పట్ల ఎటువంటి పక్షపాతం విచక్షణ ఉండదని అంటూ ఆక్రమణలు ఎక్కడున్నా తొలగిస్తామంటూ ఫ్లెక్సీలు బంకులు పోలీసుల సాయంతో తొలగించారు.

ఆరోగ్యమే మహాభాగ్యం: డా॥కూరపాటి

విశాలాంధ్ర-తాడేపల్లి: ఆరోగ్యమే మహాభాగ్యమని విజయవాడలోని ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కూరపాటి శ్రీనివాస్ అన్నారు. శనివారం కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ప్రాంగణంలో భారతీయ జ్ఞాన పరంపర (ఐకెఎస్) ను ప్రోత్సహించడంలో భాగంగా, కోనేరు లక్ష్మయ్య విశ్వ విద్యాలయ కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగం, ఆంధ్ర ప్రదేశ్ విజ్ఞాన భారతీయులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయిన ఆయన ఆయుర్వేదం ద్వారా ఆరోగ్య కరమైన జీవనం అనే అంశంపైన ప్రసంగించి విద్యార్థులకు ఆయుర్వేదం పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుర్వేదం అనేది భారతీయ ప్రాచీన వైద్య విధానమని అన్నారు. క్రీస్తు శకం 2వ శతాబ్దంలో ప్రారంభమయిన ఆయుర్వేదం చికిత్స ద్వారా ఎంత మొండి రోగాలకైనా సులువుగా చికిత్స చేయవచ్చునని అన్నారు. ఆయుర్వేదం పట్ల సమాజం ఉన్న అపోహలు నిజం కాదన్నారు. ముఖ్యంగా నేటి యువత ఆహార నియమాలు సరిగా పాటిస్తే సగం రోగాలు ఆహార నియమాల ద్వారానే నయం చేయవచ్చునని అన్నారు. భారతీయ ఆహారంలోనే ఆయుర్వేదం ఉందన్నారు. సదస్సు కన్వీనర్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మారుతున్న జీవన విధానం పుణ్యమా అని యువత చిన్న వయస్సులోనే పలు రకాల వ్యాధుల బారిన పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ, ప్రో చాన్సలర్ డాక్టర్ కెఎస్.జగన్నాథరావు, ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్.ఎస్.ప్రసాద్, సదస్సు కన్వీనర్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర-వినుకొండ: కొండమెట్ల వద్ద వేం చేస్తున్న అతి పురాతన మైన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి విశ్వమాత గోసంరక్షణ ఆశ్రమ నిర్మాణానికి స్థానిక పట్టణ వాస్తవ్యులు ఎస్.కె మహబూబ్ బాషా మాస్టర్ జ్ఞాపకార్థంగా కుమారుడు షేక్ జానీ రూ.1,00,116 ఆలయ కార్య నిర్వాహక విచ్ అన్నదాన ప్రధాన సేవకులు జాజుల మాల్యాద్రి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్య అన్నదానం జరుగుతున్న ఏకైక దేవాలయం లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, ఎంతోమందికి ఆశ్రయాన్ని కల్పిస్తున్న ఆశ్రమ నిర్మాణానికి మా నాన్న పేరు మీదుగా ఇక్కడ అవకాశం కల్పించినందుకు ఆలయ సేవకులకు ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ సేవకులు జాజుల మాల్యాద్రి, బద్దిక నరసింహారావు, వెంకటేశ్వర్లు, రాము, మహిళా భక్త బృందం వై నాగలక్ష్మి, భ్రమరాంబ, కృష్ణవేణి, తదితర భక్త బృందం పాల్గొన్నారు.

జైన్ హైస్కూల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక సంగడి గుంటలోని జైన్ హైస్కూ ల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు శనివారం వైభవంగా నిర్వ హించారు. విద్యార్థులు కృష్ణుడి వేషధా రణలో అలరించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. హైస్కూల్ డైరెక్టర్ డాక్టర్ మొహమ్మద్ మున్ను మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో కృష్ణుని ప్రత్యేకతే వేరని తల్లులకు బాలకృష్ణునిగా, చిన్నవారికి చిలిపి కృష్ణునిగా, స్త్రీలకు గోపికా వల్లభునిగా, పెద్దలకు గీతాకారునిగా... ఇలా ప్రతి ఒక్కరి మదిలో ఏదో ఒక రూపాన కొలువై ఉంటార న్నారు. అందుకే కృష్ణుని జన్మదినం అంటే, మన ఇంట్లో మనిషి పుట్టినరోజు అన్నంత ఘనంగా నిర్వహించుకుంటారని తెలిపారు.

'సుమేధ'లో..

స్థానిక ఎన్జీజీవోస్ కాలనీలో సుమేధ హైస్కూల్లో ముందస్తుగా శ్రీ కృష్ణ భగవానుని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ సృష్టి, స్థితి కారుడైన శ్రీ కృష్ణ జన్మదినాన్ని శ్రీ కృష్ణాష్టమి లేదా గోకులాష్టమిగా జరుపుకుంటామన్నారు. దుష్ట శిక్షణ, శిష్టరక్షణార్థం శ్రీకృష్ణుడు అవతరించాడని వివరించారు. బియ్యపు పిండితో చిన్న చిన్న పాద ముద్రలు వేసి బాలగోపాలుణ్ణి ఆహ్వానిస్తూ, మామిడి తోరణాలు, పూలమాలలు తులసి మాల ధూప దీప నైవేద్యాలతో భక్తి శ్రద్ధలతో శ్రీ కృష్ణుని గోపికల వేషధారణలతో ప్రాంగణమంతా మరో గోకులంలా నయనానందం కలుగచేసింది. చివరిగా ఉట్టికొట్టడం, కార్యక్రమంలో శ్రీ కృష్ణునికి ఇష్టమైన అటుకులు, కొబ్బరి తురుము, బెల్లంతో తయారుచేసిన ప్రసాదం అందరికి పంచారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

విశాలాంధ్ర-దాచేపల్లి: ప్రభుత్వ జూనియరు కళాశాలలో శనివారం నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమా లు అలరించాయి. మొదటి సంవత్సరం చదివే విద్యార్థులను స్వాగతం పలుకుతూ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వ హించారు. ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, కళాశాల అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షులు తెలనాకుల సత్యనారాయణ, అధ్యాపకులు, పలువురు పాల్గొన్నారు.

విజ్ఞాన్‌లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-గుంటూ రు కలెక్టరేట్: గుంటూరు ఎల్ఐసీ కాలనీలోని విజ్ఞాన్ పాఠశాలలో శనివారం శ్రీ కృష్ణాష్టమి ముందస్తు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటుగా అన్ని రంగాల్లో జ్ఞానం పొందేలా, పండుగలు విశిష్టతను తెలిసేలా ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

క్రీడాకారిణి సాదియా అల్మాస్‌కు లోకేష్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-మంగళగిరి: రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారిణికి రూ.3లక్షలు అందజేశారు. మాల్టా దేశంలోని జరుగుతున్న అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీలకు భారత దేశం నుంచి మంగళగిరి నియోజకవర్గానికి చెందిన సాదియా అల్మాస్ పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో శనివారం మంత్రి నారా లోకేష్‌ను పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి సాదియా అల్మాస్ కలిశారు. చాంపియన్ షిప్‌లో పాల్గొనడానికి ఆర్థిక సాయం చేయాలని అల్మాస్ కోరారు. యూరప్ ఖండంలోని మాల్టాదేశంలో జరిగే అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనాలంటే రూ.3 లక్షల వరకు ఖర్చవుతుందన్నారు. తమకు అంత ఆర్థిక స్థోమత లేదని ఆమె తెలిపారు. ఇందుకు మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ, రాష్ట్రానికి, దేశానికి పేరు తెచ్చేలా కృషి చేయాలని, చాంపియన్ షిప్ లో పాల్గొనడానికి అవసరమైన ఆర్థిక సాయం అందిస్తామని ఆమెకు భరోసా ఇచ్చారు. వెంటనే ఫ్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో రూ.3 లక్షలను స్థానిక నాయకుల ద్వారా పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి సాదియా అల్మాస్ కు అందజేయించారు. అడిగిన వెంటనే సోదరుడిలా ప్రోత్సహిస్తూ రూ.3 లక్షలు ఆర్థిక సాయం అందజేసిన మంత్రి నారా లోకేష్ కు సాదియా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్య గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మాట్లాడుతూ సాదియా చదు వుతూనే పవర్ లిఫ్టింగ్‌లో ప్రపంచ స్థాయిలో రాణిం చడం గొప్ప విషయమన్నారు. మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొమ్మకుల విజయభాస్కరరావు, సాదియా తండ్రి ఎస్.కె సందాని తదితరులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయంలో ఘటనపై విచారణ జరపాలి

అస్వస్థతకు గురైన విద్యార్థినికి జమీల్ అహ్మద్ బేగ్ పరామర్శ

విశాలాంధ్ర-గుంటూరు: బాపట్ల జిల్లా సూర్యలంక లోని కేంద్రీయ విశ్వ విద్యాలయంలో తరగతి గదిలో శనివారం అనారోగ్యకర గ్యాస్ వెలువడటం, 24 మంది విద్యార్థులు అస్వస్థులు కావడంపై ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ జమీల్ అహ్మద్ బేగ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల నిర్లక్ష్యం కారణంగానే ఇటువంటి ఘటనలు జరుగుతాయని, ప్రభుత్వం ఈ విషయంపై విచారణ జరిపి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అస్వస్థతకు గురై బాపట్ల ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని మాధురిని జమీల్ అహ్మద్ బేగ్ పరామర్శించారు. ఆ విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు. మిగిలిన విద్యార్థులు చికిత్స అనంతరం డిశ్చార్జ్ చేసినట్లు వైద్యులు తెలిపారన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ జమీల్ అహ్మద్ బేగ్ ఉపాధ్యాయులు నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని, తరగతి గదుల్లో విద్యార్థులపై ఉపాధ్యాయుల నిఘా కొరవడడం కారణమని, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

క్రమపద్ధతిలో విద్యనభ్యసిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్: స్థానిక చౌత్రా సెంటర్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను శనివారం గుంటూ రు ఉప విద్యాశాఖాధికారి పి.వెంకటేశ్వరరావు సందర్శిం చారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలిం చారు. విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి సబ్జె క్టులో ముందుండాలని, అందుకు క్రమశిక్షణతో క్రమ పద్ధ తిలో భవిష్యత్తు ప్రణాళిక తయారుచేసుకోవాలని అన్నారు. క్రమపద్ధతిలో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ డీఐ ఎండీ ఖాసీం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నెహ్రూనికేతన్‌లో శ్రీకృష్ణాష్టమి

విశాలాంధ్ర, తెనాలి: శ్రీ కృష్ణాష్టమి పర్వ దినాన్ని పురస్కరించుకుని ముందస్తు వేడుకలను స్థానిక బోస్‌రోడ్డులోని నెహ్రూనికేతన్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో శనివారం ఘనంగా జరిపారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ వి దాసరి పర్యవేక్షణలో నర్సరీ నుండి మొదటి తరగతికి చెందిన బాలురు కృష్ణుని వేషధారణలోను, చిన్నారి బాలికలు గోపికలు, రాధ వేషధారణలో అభినయిస్తూ ప్రశంసలందుకున్నారు. చిన్నారులు ఉట్టికొట్టే కార్యక్రమాన్ని చాలా ఉత్సాహంగా నిర్వహించారు. గోపికల వేషధారణ చేసిన చిన్నారులు ఉట్టిని లాగుతుండగా, కృష్ణుని వేషధారణలో ఉన్న చిన్నారులు ఎగిరి దాన్ని పగులగొట్టే ఘట్టం కనువిందు చేసింది. పలు పాటలకు చిన్నారులు చేసిన సంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కొందరు చిన్నారులు శ్రీకృష్ణుడి భక్తి పాటలకు ప్రత్యేక నృత్యాలు చేశారు. శ్రీకృష్ణ వేషధారణలో చిన్నారులు పిల్లనగ్రోవి తోను, గోపికలు వెన్నకుండలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉపాధ్యాయులు, బాలబాలికలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

CHANGE OF NAME & DOB

I, PRABHAKARA REDDY Father of No.16113231M, Rank:HAV, VENKATRAMI REDDY KARUMURU, R/o. Door No.8-56, Vill & PO - Sangam Jagarlamudi, Teh - Tenali, Distt - Guntur, State - Andhra Pradesh, PIN - 522213, have changed my name from PRABHAKARA REDDY to KARUMURU PRABAKARA REDDY and my correct date of birth is 01-01-1949 but not 01-07-1954 vide affidavit dated 24-08-2024 before the Notary. Henceforth I will be called as KARUMURU PRABAKARA REDDY (DOB:01-01-1949) for all purposes.

CHANGE OF NAME & DOB

I, K BINDUMANASA spouse of No.16113231M, Rank:HAV, VENKATRAMI REDDY KARUMURU, R/o. Door No.8-56, Vill & PO - Sangam Jagarlamudi, Teh - Tenali, Distt - Guntur, State - Andhra Pradesh, PIN - 522213, have changed my name from K BINDUMANASA to KARUMURU BINDU MANASA and my correct date of birth is 25-03-1992 but not 25-03-1991 vide affidavit dated 24-08-2024 before the Notary. Henceforth I will be called as KARUMURU BINDU MANASA (DOB:25-03-1992) for all purposes.

CHANGE OF NAME & DOB

I, K ANNAPOORNA Mother of No.16113231M, Rank:HAV, VENKATRAMI REDDY KARUMURU, R/o. Door No.8-56, Vill & PO - Sangam Jagarlamudi, Teh - Tenali, Distt - Guntur, State - Andhra Pradesh, PIN - 522213, have changed my name from K ANNAPOORNA to KARUMURU ANNAPURNAMMA and my correct date of birth is 01-01-1961 but not 01-07-1960 vide affidavit dated 24-08-2024 before the Notary. Henceforth I will be called as KARUMURU ANNAPURNAMMA (DOB:01-01-1961) for all purposes.

CHANGE OF NAME

I, TORATI VENKAT RAO (Old Name), S/o. TORATI SANKAR, aged 34 years, Occ:Private Employee, Resident of Flat No.94, 3rd Line, Ponnur Road, Hussain Nagar, Guntur - 522003, Guntur District, Andhra Pradesh. I have changed my name from TORATI VENKAT RAO to TORATI VENKATA LEELA MANOHAR RAYUDU. Hereafter I will be called as TORATI VENKATA LEELA MANOHAR RAYUDU.

CHANGE OF SURNAME

I, MARAM SAROJINI REDDY (Old Name), W/o. MARAM REDDY RANGA REDDY, Resident of Door No.20-7-778, Balaji Nagar, Koritepadu, Guntur, Guntur District - 522007, Andhra Pradesh. I have changed my name as MARAM REDDY SAROJINI REDDY (New Name) W/o. MARAM REDDY RANGA REDDY. Hereafter my name is known as MARAM REDDY SAROJINI REDDY (New Name) W/o. MARAM REDDY RANGA REDDY.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన గుంటూరు సిటీ, 7/3 చంద్రమౌళి నగర్, కమలేష్ ఎన్‌క్లేవ్, ఫ్లాట్ నెం.24 కాపురస్తుడు కూరగాయల శివకుమార్, తండ్రి. లేటు సత్యన్నారాయణ గారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునదేమనగా, నా క్లయింటు తన ఆస్తికి చెందిన మరియు తన కుమారుడు ఆస్తికి చెందిన దస్తావేజులు(ద.నెం.2945/2014 ఆర్.ఓ.రాజమండ్రి, ద.నెం. 2950/2014 ఆర్.ఓ.రాజమండ్రి. మరియు ద.నెం. 2750/2015 యస్.ఆర్.ఓ.భీమునిపట్నం)ను ది.05-08-2024న ఎన్.టి.ఆర్.స్టేడియం సమీపములో జిరాక్స్ తీయించుకొనుటకు వెళ్ళినసమయంలో సదరు పై తెలిపిన నా కుమారుడి పేరుతోగల దస్తావేజులుపోయినవి.ఆ చుట్టుపక్కల ఎంత వెతికినను, విచారించినను దొరకలేదు. కావున సదరు దస్తావేజు ఎవరికైన దొరికినయెడల నాకు గాని, నాక్లయింటుకు గాని అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. అట్లు కాక సదరు దస్తావేజును ఉపయో గించి ఏవిధమైన అన్యాక్రాంతములు జరిపిన నా క్లయింటు తీసుకోను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయటమైనది.

ద.నెం.2945/2014 ఆర్.ఓ.రాజమండ్రి తాలూకు షెడ్యూలు: తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం సబ్.రి., పాల చర్ల రెవిన్యూగ్రామం తాలూకు,ఆర్.యస్.నెం.333/1, పూరా య.11-37శెంట్లలో సబ్.డివిజన్ కాబడిన ఆర్.యస్.నెం. 333/1సి, దక్షిణం వైపున గల య.2-27శెంట్ల భూమి లే అవుట్ ప్లాన్ దాఖలా ప్లాట్ నెం.22లో దక్షిణంవైపు చ.గ.350-20లు ఖాళీ నివేశనా స్థలము.

ద.నెం.2950/2014 ఆర్.ఓ.రాజమండ్రి.తాలూకు షెడ్యూలు: తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం సబ్.రి., పాల చర్ల రెవిన్యూ గ్రామం తాలూకు, ఆర్.యస్. నెం.33/1, పూరా య.11-37శెంట్లలో సబ్.డివిజన్ కాబడిన ఆర్.యస్.నెం. 333/1సి, దక్షిణం వైపున గల య.2-27శెంట్ల భూమి లే అవుట్ ప్లాన్ దాఖలా ప్లాట్ నెం.21 చ.గ.510.74స్థలమున్నూ, ప్లాట్ నెం.22 చ.గ.511.7లు స్థలములో ఉత్తరంవైపు చ.గ.161-50లు స్థలమున్నూ వెరశి చ.గ.671-25లు ఖాళీ నివేశనా స్థలము.

ద.నెం. 2750/2015 యస్.ఆర్.ఓ.భీమునిపట్నం తాలూకు షెడ్యూలు: విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం సబ్ రిజిష్టార్ యీలాకా, భీమునిపట్నం మండలం, నిడిగట్టు గ్రామ పంచాయతీకి చెందిన నేరళ్ళవలస గ్రామం తాలూకా జిరాయత్ మెట్టు భూమి పట్టా నెం. 247 రు, పాత సర్వే నెం.46రు. ప్రస్తుత సర్వే నెం.12/1 రులో పూరా విస్తీర్ణం య.28-15సెంట్లులో య.1.00సెంట్లులో భాగం య.0.21 సెంట్లు లేక 0.084 హెక్టార్లు విస్తీర్ణంగల జిరాయతీ మెట్టు భూమి

పనుకూరి వెంకట సుబ్బారెడ్డి, అడ్వకేట్
గుత్తా వి.ఆర్.లా అసోసియేట్స్, జిల్లా కోర్టు ఎదురు,
గుంటూరు. సెల్: 9177646766

ప్రతి చెంచు కుటుంబానికి పీఎం జన్‌మన్ పథకం చేరాలి : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లాలోని 6 మండలాల్లోని 51 నివాస ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్న చెంచులు లక్ష్యంగా ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమం గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఐటిడిఏ శ్రీశైలం, గిరిజన సంక్షేమ అధికారులను జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదేశించారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమంపై శనివారం కలెక్టర్ అరుణ్ బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రత్యేకంగా ట్రైబల్ గ్రూప్స్ నివాసాల్లో 11 రకాల కనీస వసతుల కల్పన కోసం అమలు చేస్తున్న ప్రధాన్ మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ కార్యక్రమం గురించి ప్రతి చెంచు కుటుంబానికి తెలియజేస్తూ సెప్టెంబరు 20వ తేదీ వరకూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలోని బొల్లాపల్లి, కారెంపూడి, మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, రెంటచింతల ఎంపీడీఓలు ప్రచార కార్యక్రమాల నిర్వహణలో ఐటిడిఏ అధికారులకు సహకారం అందించాలన్నారు. జన్ మన్ కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకూ చెంచుల నివాస ప్రాంతాల్లో కల్పించిన వసతుల వివరాలను రేపటి లోపు ఆన్ లైన్‌లో నమోదు చేయాలన్నారు. పథకాలు దక్కని వారిని వ్యక్తిగతంగా గుర్తించి ప్రతి ఒక్కరికీ కుటుంబానికి లబ్ధి చేకూరేలా కార్యక్రమం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఐటిడిఏ ఏపీవో సురేష్, జిల్లా అటవీ అధికారి రామచంద్రరావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, హౌసింగ్ పీడీ శివలింగం, ఆర్డబ్ల్యూస్ డి.ఈ ఏడుకొండలు, ఆర్అండ్‌బి ఎస్ఈ రాజా నాయక్, అడిషనల్ డీఎంహెచ్ఓ మురళీ కృష్ణ, నరసరావు పేట డీఎల్‌పీవో వెంకట్ రెడ్డి, గురజాల డీఎల్‌పీవో గబ్రు నాయక్, డీఈవో వెంకటేశ్వర్లు, మాచర్ల మున్సిపల్ కమిషనర్ అఫ్జల్ ఖాన్, బీఎస్ఎన్ఎల్ డీఈ చంద్రశేఖర్, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి మరో ముగ్గురు

విశాలాంధ్ర-శావల్యాపురం: మూడవ విడత ట్రిపుల్ ఐటీ జాబితాలో శావల్యాపురం జడ్పీపాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులకు సీట్లు ఖరారైనట్లు పాఠశాల హెచ్ఎం బొడ్డపాటి విజయలక్ష్మి శనివారం తెలిపారు. హెచ్ఎం మాట్లాడుతూ పీహెచ్సీ కోటాలో దివ్యాంగురాలైన పట్రా దేవమణికి, స్పోర్ట్స్ కోటాలో ఉప్పు బసవరాణికి, జనరల్ కోటాలో ఓర్సు మరనాధరావుకు సీట్లు దక్కాయని తెలిపారు. బీహార్లో జరిగిన రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ జూనియర్స్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున బసవరాణి పాల్గొని ఆల్ ఇండియా సిల్వర్ మెడల్ సాధించినందుకు ప్రభుత్వం బసవరాణికి ట్రిపుల్ఐటీ సీటు కేటాయించినట్లు తెలిపారు. ఒకే విద్యా సంవత్సరంలో ఆరుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించడం శుభపరిణామమని ఆమె ఆనందాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులను ఎస్ఎంసీ చైర్మన్ పాటిబండ్ల శ్రావణ్ కుమార్, సీనియర్ ఉపాధ్యాయులు బీవీ నాగేశ్వర రావు, శ్రీనివాసరాజు, భువనేశ్వరి, విమలకుమారి, పీడీ రాధాకృష్ణ, రికార్డ్ అసిస్టెంట్ శ్రీకాంత్ అభినందించారు.

కృష్ణవేణిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-మాచర్ల: స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు మాట్లాడుతూ ఇటువంటి పండుగలు మన సంప్రదాయాలు, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉట్టి కార్యక్రమంలో చిన్నారులు సందడి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ధరించిన రాధా కృష్ణ గోపికల వేషధారణ ఆకట్టుకుంది. కార్యక్రమంలో స్కూల్ ఇన్చార్జిలు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

మాచర్ల అభివృద్ధే లక్ష్యం: పోలూరి

విశాలాంధ్ర-మాచర్ల: అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు అన్నారు. ఇప్పటి వరకూ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా కొనసాగి, చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నరసింహారావు శనివారం విలేకరులతో మాట్లాడుతూ స్వార్థ రాజకీయాలు పక్కన పెట్టి చిత్తశుద్ధితో ప్రజా ప్రతినిధులు పనిచేసినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. అది తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో మాచర్ల మరింత అభివృద్ధి జరగనుందన్నారు. పట్టణంలోని 31 వార్డు లలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పట్టణ పరిధిలో సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే జేబీఆర్ నాయకత్వంలో పట్టణాభివృద్ధికి తాను అహర్ని శలు కృషి చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు.

డ్రగ్స్ మాఫియాను పారదోలాలి: సీఐ

విశాలాంధ్ర-అమరావతి: డ్రగ్స్ మాఫియాను పారద్రోలేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని అమరావతి సిఐ శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక పల్లోటి జూనియర్ కాలేజీ ఆవరణలో డ్రగ్స్ మాఫియా పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. పల్లోటి ఫాదర్ వినోద్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా సీఐ మాట్లాడుతూ డ్రగ్స్‌ను పూర్తిగా నిషేధించాలి అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా బాధ్యతగా చదువుకోవాలన్నారు. బాగా చదువుకొని మీ తల్లిదండ్రులకి కాలేజీకి మంచి పేరు తీసుకురావాలని భవిష్యత్తులో మంచి ప్రయోజకులుగా ఉండాలని కోరారు. పల్లోటి కళాశాల డైరెక్టర్ ఫాదర్ భాస్కర్, గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ విన్నెరెసి, సిస్టర్ డియానా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరసింహ, పల్లోటి కాలేజీ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు నిషేధించాలి

విశాలాంధ్ర-సత్తెనపల్లి: ప్రజా చైతన్య భారతి సంస్థ, అమ్మ చేయూత చారిటబుల్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో డిస్పోజల్ గ్లాసులు, ప్లాస్టిక్ కవర్లు నిషేధించాలని కోరుతూ సత్తెనపల్లి పట్టణ శానిటరీ ఇన్స్పెక్టర్‌కి శనివారం వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వలన కలిగే అనర్ధాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా చైతన్య భారతి సంస్థ అధ్యక్షులు దూపకుంట్ల జానకి రామారావు, అమ్మ చేయూత చారిటబుల్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కుమ్మరి దస్తగిరి, పిలుట్ల ఆంజనేయులు,పెద్దింటి వెంకటేశ్వర్లు, గుంటూరు ఆశీర్వాదం, షేక్ బాబు,నాసరయ్య, సత్తెనపల్లి హరిబాబు,పిలుట్ల పెద్దన్న, పిక్కిలి శివ తదితరులు పాల్గొన్నారు.

అడిగొప్పలలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-దుర్గి: మండల పరిధిలోని అడిగొప్పల శ్రీనివాస కాలనీలో శనివారం దుర్గి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ వలపా పెద్ద సైదులు పాల్గొని 54 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి, అవసరం మేరకు ఉచితంగా మందులు అందజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.రవికుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు అడిగొప్పలలో వైద్య శిబిరం నిర్వహించారు. హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసరావు, హెచ్ వి.లలితకుమారి, హెల్త్ అసిస్టెంట్ సద్గురు బాబు,ఎఎన్ఎం లు జ్యోతి,పవిత్ర ఆశాలు పాల్గొని రోగులకు సేవలు అందించారు.

గీతాంజలిలో మదర్ - చైల్డ్ డ్రెస్ కోడ్ ఆక్టివిటీ

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక కొత్తపేట గీతాంజలి స్కూల్ నందు మదర్ - చైల్డ్ డ్రెస్ కోడ్ ఆక్టివిటీ నిర్వహించగా పలువురు తల్లులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గీతాంజలి స్కూల్స్ ప్రిన్సిపాల్ టి.కృష్ణవేణి మాట్లాడుతూ చిన్నారులను కేవలం పాఠశాలకు పంపడం మాత్రమే తల్లుల బాధ్యత కాదని ప్రతి ఒక్కరూ పాఠశాలలో భాగస్వాములు కావాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించామని ఇంత మంది తల్లులు ఈ కార్యక్రమంలో పాల్గొని పాఠశాలలో భాగస్వాములు అయినందుకు చాలా సంతోషంగా వుందని తెలిపారు. విద్యార్థులు, వారి తల్లులు ఒకే రకమైన డ్రెస్సును ధరించి పాఠశాలకు రావడం వలన ఒక పండుగ వాతావరణం సంతరించుకుంది. అనంతరం జరిగిన పలు ఆటలు పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీ వై. శేషగిరిరావు, కరస్పాండంట్ శ్రీ. వై.ఎల్. కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మరమ్మతులకు సహకరించిన వారికి జీజీహెచ్ సూపరింటెండెంట్ కృతజ్ఞతలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో మరమ్మతులకు గురైన సిటి స్కాన్ పరికరాన్ని అందుబాటులో తీసుకొచ్చిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలకు, వైద్యశాఖ ఉన్నతాధికారులకు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి అత్యవసర చికిత్స విభాగం వద్ద సిటీ స్కాన్ మిషన్ పని తీరును శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ సిటీ స్కాన్ మిషన్ 2014లో ప్రారంభించారని, గత మూడేళ్ళ నుంచి సిటీ స్కాన్ మిషన్ మరమ్మతులకు నోచుకున్న ఈ మిషన్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు అనేక ప్రయత్నాలు చేశామన్నారు. అధికారంలోకి వచ్చిన నూతన ప్రభుత్వం మరమ్మతులకు గురైన సిటీ స్కాన్ మిషన్‌పై దృష్టి పెట్టి వెంటనే మరమ్మతులకు నోచుకునే విధంగా కృషి చేశారని ఆయన అన్నారు. ముఖ్యంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, నియోజకవర్గ ఎమ్మెల్యేలు మహమ్మద్ నసీర్, గల్లా మాధవి ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి కృష్ణబాబు, డీఎంఈ డాక్టర్ నరసింహం, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిలు నిరంతరం పర్యవేక్షణ చేసి పేద రోగులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. 24 గంటల వ్యవధిలో ఈ మిషన్ కోసం దాదాపు రూ.42 లక్షలను ఖర్చు పెట్టారని, ఈ మిషన్ 24 గంటల వ్యవధిలో దాదాపు 75 కేసులు పరీక్షలు చేశామని, అందులో ఎంఎల్ఎలసి కేసులు, సాధారణ కేసులులకు సంబంధించి పరీక్షలు నిర్వహించినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు.

వర్షం కోసం రైతులు ఎదురుచూపు

విశాలాంధ్ర- దాచేపల్లి: ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో పల్నాడు ప్రాంత రైతులు తాజాగా వర్షం కోసం ఆకాశం వైపు చూస్తున్నారు. తొలకరి వచ్చి దాదాపు 3 నెలలు గడుస్తోంది. పొలాల్లో పత్తి విత్తనాలు నాటి కూడా 90 రోజులు అయ్యింది. అడపా దడపా వానలు కురవడంతో చేలల్లో పత్తి పంట ఏపుగా పెరిగి పూత, పిందె దశలో ఉంది. అయితే మిర్చి విత్తనాలు, నారు విత్తే సమయానికి వర్షం తగ్గుముఖం పట్టింది. దాంతో వాన నీటి కోసం మిర్చి రైతులు ఆకాశం వైపు చూస్తున్నారు. సీజను గడిచి పోతుందన్న భయంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతులు తమ పొలాల్లో మిర్చి పంటను సాగు చేయడానికి సమాయత్తం అవుతున్నారు. సాగునీటి బోర్లు ఉన్న మరి కొంతమంది రైతులు తమ కూలీలతో నీటిని మోయిస్తూ, వాటిని సాళ్లలో పోయించి మిరప విత్తనాలు, నారును నాటిస్తున్నారు. ఈ కోవలోనే నడికూడి నుంచి గోగులపాడు వెళ్ళే మార్గంలో పలువురు రైతులు తమ పొలాల్లో శనివారం మిర్చి నారును నాటించారు.

ట్రాఫిక్ నియమాలపై అవగాహన

విశాలాంధ్ర-పొన్నూరు: ఐలాండ్ సెంటర్‌లో ఉన్న కారు స్టాండ్‌లో డ్రైవింగ్ చేసే యజమానులు, డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై సీఐ భాస్కర్ శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పొన్నూరు పట్టణంలో అసాంఘిక కార్యకలాపాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం తెలియజేయాలని చెప్పారు. ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా కార్లను పార్కింగ్ చేసుకోవాలని సీఐ తెలిపారు.

ఆహారాన్ని వృధా చేయకండి

విశాలాంధ్ర-పెదకూరపాడు: మిగిలిన ఆహారాన్ని వృధా చేయకండి అన్ని దానాలలో కెల్లా అన్నదానం ఎంతో గొప్పదని మాజీ ఎంపీటీసీ, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షులు గుత్తికొండ శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని లింగంగుంట్ల గ్రామంలోని ఓ విందులో 250 మందికి పైగా భోజనం మిగిలిపోవడంతో ప్రదీప్ తండ్రి దొడ్డాల లక్ష్మీనారాయణ జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావుకు తెలిపారు. జన చైతన్య సమితి బృందం వాహనంలో ఆభోజనాన్ని తీసుకువెళ్లి పెదకూరపాడు మండలం 75 తాళ్లూరు గ్రామంలోని బుడిగజంగాల కాలనీలోని నిరుపేదలకు పంపిణీ చేశారు.

జన చైతన్య సమితి ప్రతినిధులు వెలితోటి అనిల్ కుమార్, షేక్ లియాఖత్ ఆలీ, దార బాలకృష్ణ, మహంకాళి, దాసరి విజయ్ బెన్నిబాబు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ బలోపేతానికి చర్యలు

విశాలాంధ్ర-తుళ్లూరు: రానున్న రోజుల్లో భారత కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేసుకునేందుకు కార్యకర్తలంతా పోరాటానికి సైనికుల్లాగా ముందుకు సాగాలని సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరరావు పిలుపు నిచ్చారు. తుళ్లూరు మండలం వెంకటపాలెం గ్రామంలో సిపిఐ, సిపిఐ శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం సాయంత్రం కామ్రేడ్ నాగుల్ మీరావలి ఇంటి వద్ద జరిగినది. ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో స్థానిక సమస్యలను గుర్తించి స్థానిక సమస్యల పరిష్కార మార్గంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. శాఖ సమావేశాలు శాఖ సభ్యులు చైతన్యవంతం చేసి రానున్న రోజుల్లో అణగారిన ప్రజల సమస్యల పరిష్కారానికి వారి అభ్యున్నతికి పార్టీ ముందుండి పోరాడుతుందని గ్రామీణ పేదలు పార్టీ పిలుపులో భాగంగా కార్యక్రమాల్లో భాగస్వాములై పార్టీ కార్యక్రమాలను జయప్రదం చేయాలని శివశంకరరావు తెలియజేశారు. కార్యక్రమంలో శాఖ కార్యదర్శి షేక్ నాగోల్ మీరావలి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, సంఘం నియోజకవర్గ కార్యదర్శి కంభంపాటి దేవుని దయ, సాంబ నాయక్, రజని, అమ్ముడు తదితరులు పాల్గొన్నారు.

నరసింహారావుకు ఘననివాళి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రముఖ చరిత్ర అధ్యాపకులు, సామాజిక కార్యకర్త ఎన్వీ నరసింహారావు మృతి చెందారు. ఈ సందర్భంగా కొరిటిపాడులో ఉన్న ఆయన స్వగృహంలో భౌతికకాయాన్ని మాజీమంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, విరసం నాయకులు సీఎస్ఆర్ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు ఎం.సోమశేఖరరావు, పౌర హక్కుల సంఘం నాయకులు చిలకా చంద్రశేఖర్ సందర్శించి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ చరిత్ర అధ్యాపకుడిగా అనేక ప్రదేశాలలో పని చేసి విద్యార్థులలో చరిత్ర పట్ల ఆసక్తి కలిగించారని పేర్కొన్నారు. సామాజిక అసమానతలు వ్యతిరేకిస్తూ అనేక ఉద్యమాలలో పాల్గొన్నారన్నారు.

ప్రజ్ఞలో కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ విద్యా సంస్థలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు రాధా కృష్ణులు, గోపికల సినీ నృత్య గీతాలకు అనుగుణంగా వేషధారణలతో ఆడి పాడారు. విద్యా సంస్థ కార్యదర్శి, కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్ మాట్లాడుతూ పండుగల పరమార్థాన్ని తెలియజేసేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఇస్కాన్ యూత్ లీడర్ ట్రైనర్ వరాహ కృష్ణదాస్, ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

జానపద కళలను ఆదరించాలి: వక్తలు

విశాలాంధ్ర-తెనాలి : ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి తెనాలి, ఇస్కఫ్ (ఇండియన్ సొసైటీ ఫర్ కల్చరల్ కో ఆపరేషన్ అండ్ ఫ్రెండ్ షిప్) సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ జానపద దినోత్సవాలు గాంధీనగర్, ఇస్కఫ్ ప్రాంగణంలో శనివారం జరిగాయి. ఈ సందర్భంగా ఇస్కఫ్ జిల్లా నాయకురాలు బెజ్జంకి నాగమణి అధ్యక్షత వహించారు. జిల్లా కార్యదర్శి శ్రీదేవి మాట్లాడుతూ ఒకనాడు ఆబాల గోపాలాన్ని ఉర్రూతలూగించిన జానపద కళారూపాలు నేడు కనుమరుగైపోతున్నాయని విచారాన్ని వ్యక్తం చేశారు. శ్రామికజీవనసౌందర్యానికి అద్దం పట్టి శతాధిక జానపద కళారూపాలు తెలుగువారి కళాపిపాసను వాడవాడలా చాటిన వైభవం చరిత్రలో కలిసిపోతుందన్నారు. మనదేశంలో వివిధ రాష్ట్రాల జానపద కళారూపాలను పోల్చుకుంటే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నన్ని జానపద కళారూపాలు మరేరాష్ట్రంలోనూ లేవనేది నిత్యసత్యంగా పేర్కొన్నారు. పగలంతా పొలంలో, ఇతర వృత్తులలో అలసి సొలసి సాయం సమయంలో తమ శ్రమను మరచేందుకు ఆయా ప్రాంతాల ప్రజలు సృష్టించుకున్న కళలు జానపద కళారూపాలన్నారు. అధ్యక్షత వహించిన నాగమణి మాట్లాడుతూ కళలు తాము పనిచేస్తూ ఆ శ్రమను మరచిపోయేందుకు పాడుకునే పాటలు వాడవాడలా ఆనాడు విస్తరించేవని వాటిని పునరుద్ధరించేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. పండుగలు పెళ్ళిళ్ళు పేరంటాలు అనేక సందర్భాలలో జానపద పాటలను విస్తృతంగా గానం చేసేవారని ఆమె చెప్పారు. జానపద గాయకురాలు సిహెచ్ అనూరాధ మాట్లాడుతూ కొన్ని కళారూపాలను పరిచయం చేశారు. బుర్రకథ, హరికథ, తప్పెటగుళ్ళు, డప్పుల నృత్యం, కాళీమాత నృత్యం, గొబ్బియళ్ళు, బతుకమ్మ నృత్యం, పల్లె సుద్దులు, తోలుబొమ్మలాట, పిచ్చిగుంటల కథలు, పులివేషాలు, ధింసా నృత్యం, కోలాటం, చెక్కభజన, ఆదివాసి నృత్యం, బుట్టబొమ్మలు, లంబాడి నృత్యం, కోయ నృత్యం, సప్త తాళాల భజన ఇలా 150 పైగా ఉన్నయన్నారు. శాస్త్రీయ సంగీత గాయకురాలు శారద చలపతి మాట్లాడుతూ 17వ శతాబ్దం నుండి ఈ కళారూపాలున్నాయన్నారు. తాత ముత్తాతల నుండి వృత్తి పరంగా కొనసాగుతున్నాయని నేడు యువతరం వాటిని గురించి తెలుసుకొని జానపదకళలను వెలుగులోకి తీసుకురావాలన్నారు. వేగవంతమైన జీవన గమనంలో దృశ్య మాధ్యమం ఎక్కువగా ప్రజలను ప్రభావితం చేయడంలో అన్ని జానపద కళలు మసకబారుతున్నాయన్నారు. అందుకు ప్రభుత్వం వారు జానపద కళలను ఆదరించాలన్నారు. ఈ సందర్భంగా బాలికల కోయ నృత్యం, లంబాడి నృత్యం ప్రేక్షకులను అలరించాయి. గాయకులు బెల్లంకొండ వెంకట్, మౌనిక, వీణ, నాగమణి, శ్రీదేవిలు ఆలపించిన జానపద గేయాలు ప్రేక్షకుల హృదయాలలో నిలచి ఆనందడోలలూగించారు. కార్యక్రమంలో నారాయణరావు, అంబటి సీతారామయ్య, గంగరాజు, శ్రావణి తదితరులు పాల్గొన్నారు. జానపద నృత్యాలు, పాటలు విచిత్ర వేషధారణలు జానపదానికి ప్రతీకగా నిలచి జానపదం ఝల్లుమన్నది అనే భావన ప్రజల్లో నెలకొంది.

జీవీ కుటుంబం ప్రజా సేవకు అంకితం: లీలావతి

విశాలాంధ్ర-వినుకొండ: తమ కుటుంబం ప్రజా సేవకు అంకితమని, శివశక్తి ఫౌండేషన్ ద్వారా మా పిల్లల తరం కూడా ప్రజలకు సేవలు అందిస్తారని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సతీమణి, శివశక్తి ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి అన్నారు. స్థానిక నరసరావుపేట రోడ్డులోని గంగినేని ఫంక్షన్ హాల్ లో శనివారం శివశక్తి ఫౌండేషన్, శంకర కంటి నేత్రాలయం సహకారంతో శుక్లాల ఆపరేషన్ చేయించుకున్న వారికి కళ్ళజోళ్ళు, మందుల పంపిణీ కార్యక్రమం చేపట్టగా ముఖ్యఅతిథిగా లీలావతి పాల్గొని కళ్ళజోళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శివశక్తి ఫౌండేషన్ ద్వారా 20 ఏళ్లుగా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు అందిస్తున్నామని, 40 వేలకు పైగా కంటి శుక్ల ఆపరేషన్ చేయించి వృద్ధులకు కంటి చూపు నివ్వటం జరిగిందన్నారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఫౌండేషన్ ద్వారా ప్రజలకు సేవ చేసే గొప్ప బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ సేవనందించడం గొప్ప వరంగా భావిస్తున్నాని అన్నారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా లక్షలాది మంది ప్రజలకు కళ్ళజోళ్ళు అందించడం జరిగిందన్నారు. నేడు 900 మందికి పైగా కంటి ఆపరేషన్లు చేయించుకున్న అవతాతలకు కళ్ళజోళ్ళు, మందులు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ఆరోగ్యం కాపాడుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో శంకర కంటి నేత్రాలయం వైద్యులు డాక్టర్ రుతుజ, డాక్టర్ దీక్ష గుప్తా, డాక్టర్ బిపిన్ రాహుల్, డాక్టర్ రితిక, సిబ్బంది,, శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ జీవీ రమణ రావు, టిడిపి నాయకులు పటాన్ ఆయుబ్ ఖాన్, పి సురేష్ బాబు సొదాగర్ జానీ భాష, పువ్వాడ కృష్ణ, గంధం సుబ్బారావు, సాహెబా ,ఇంకా శివశక్తి ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

'హిందూ'లో శ్రీకృష్ణ జన్మాష్టమి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : స్థానిక అరండల్‌పేట హిందూ పబ్లిక్ స్కూల్‌లో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మండలపు సురేష్ చైదరి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు కృష్ణ, గోపికల వేషధారణలతో ఆకట్టుకున్నారు. కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన భగవద్గీత శ్లోకాల పఠనం, చిత్రలేఖ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. 'బృందావనికే వన్నెలు తెచ్చి వెన్నెలవేలకు'అనే గీతానికి విద్యార్థినీ, విద్యార్థులు చేసిన కోలాటం నృత్యం ఆద్యంతం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో స్కూల్ కార్యదర్శి మద్దూరి రామకృష్ణ పరమహంస, రామసేతు పెయింట్స్‌కు చెందిన పెమ్మరాజు సుధాకర్, శ్రీ సాకేతరామ మిత్ర మండలి అధ్యక్షులు పెద్దింటి కృష్ణచైతన్య, స్కూల్ ప్రిన్సిపల్ సౌజన్య, కె.సునీత తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా రహదారులు

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లాలో పలు రాష్ట్ర రహదారులు గోతుల మయంగా మారాయి. దీంతో పలువురు వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. నరసరావుపేటకు మాచర్ల నుండి వచ్చే రాష్ట్ర రహదారిపై కిలోమీటర్ల మేర గోతులు ఏర్పడ్డాయి, కొన్ని ప్రాంతాల్లో అడుగున్నర మేర గోతులు ఏర్పడ్డాయి. సత్తెనపల్లి నుండి పిడుగురాళ్ల వైపు వెళ్లే రోడ్డు సైతం పెద్ద పెద్ద గోతులతో వాహనదారులకు ప్రాణాంతకంగా మారింది. గత ప్రభుత్వం రోడ్లు మరమత్తులు చేపట్టలేదని ప్రజలు కూటమి ప్రభుత్వానికి జై కొట్టారు. ప్రభుత్వ ఏర్పడి రెండు నెలలు పూర్తవుతున్నా అధ్వాన్నంగా ఉన్న రోడ్లను అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సత్తెనపల్లి, గురజాల, మాచర్ల, వినుకొండ ఎమ్మెల్యేలు నిత్యం ఈ రోడ్లపై ప్రయాణిస్తూనే ఉంటారు. అయినా రోడ్ల మరమ్మతులు చేపట్టకపోవడం వారి పనితీరును ప్రశ్నించాల్సి వస్తుంది. ఇప్పటికైనా రోడ్ల మరమ్మతులు చేపట్టి తమ ప్రాణాలు కాపాడాలని పల్నాడు ప్రాంతం ప్రజలు కోరుతున్నారు.

జాతీయ నేత్రదాన పక్షోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి తన ఛాంబర్ నందు 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ అగస్టు 25వ తేదీ నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు ఈపక్షోత్సవాలు జరుగుతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై తమ వంతు సహకారం అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నేత్రదానం చేసి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించాలని, మరణానంతరం మీ కళ్ళు నశించిపోకుండా ఇద్దరు కార్నియా అంధులకు చూపును ప్రసాదించాలని కోరారు. నేత్రదానం కుటుంబ సంప్రదాయంగా పాటిద్దామని, నేత్రదాతలును గానీ లేదా గ్రహీతలకుగానీ వెలకట్ట రాదన్నారు. నేత్రదానాన్ని పవిత్రమైన బాధ్యతగా పాటిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారి డాక్టర్ సిహెచ్.రత్న మన్మోహన్, ఎన్‌సిడీ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ అమర్తలూరి శ్రావణ్‌బాబు, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ ఫరీనా బేగం, ఆప్తమాలజీ అధికారి డీడీ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

శివారు ప్రాంతాలకు తాగునీటి సరఫరా: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నగర శివారు ప్రాంతాల ప్రజలకు కూడా తగిన త్రాగునీటి సరఫరా చేసేలా నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. స్థానిక స్వర్ణభారతి నగర్‌లోని పలు ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరా, పారిశుధ్య పనులను శనివారం కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర శివారు ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాకి సంబంధించి ప్రజల నుంచి పలు ఫిర్యాదులు అందుతున్నాయని, ఆయా ప్రాంతాలకు తాగు నీటిని అందించేందుకు ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రధాన పైప్ లైన్లపై ఉన్న లీకులను వెంటనే మరమత్తు చేసి, పూర్తి స్థాయిలో సరఫరా జరిగేలా చూడాలని, రిజర్వాయర్ పరిధిలో త్రాగునీటి సరఫరా బాధ్యత ఏఈదేనన్నారు. త్రాగునీటి సరఫరా కొన్ని ప్రాంతాల్లో ఎక్కువ సమయం, మరి కొన్ని ప్రాంతాలకు అతి తక్కువ సమయం జరుగుతుందని, సరఫరా సమయాన్ని ఆయా ప్రాంతాలకు నివాసాలు, జనాభా మేరకు రేషనలైజేషన్ చేయాలన్నారు. అనంతరం పారిశుధ్య పనులు పరిశీలించి, ప్రతి ఇంటి నుంచి నిర్దేశిత సమయంలో చెత్త సేకరణ జరగాలని, రోడ్ల మీద కాల్వల్లో వ్యర్థాలు లేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరిగి చుట్టుపక్కల నివాసితులు ఇబ్బందులుపడుతున్నారని, రెవెన్యూ శాఖ సిబ్బందితో సమన్వయం చేసుకొని సదరు స్థల యజమానులను గుర్తించి, శుభ్రం చేసుకోవాలని లేకుంటే చట్టపరంగా అపరాధ రుసుం విధిస్తామని తెలియ చేయాలని అన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో ఉన్న ఇళ్లకు నూరు శాతం ఆస్తి పన్ను విధించాలని, ఎక్కడైనా ఇప్పటికీ ఆస్తి పన్ను విధించకుంటే వెంటనే చేపట్టాలని అన్నారు. పర్యటనలో కార్పొరేటర్ బి.స్మిత పద్మజ, డీఈఈ హనీఫ్, ఏఈ అనూష, శానిటరీ సూపర్‌వైజర్ సోమశేఖర్, ఇన్‌స్పెక్టర్ డేవిడ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్యామ్, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

గిరిజనుల ప్రాణాలను కబళిస్తున్న కిడ్నీ రోగాలు పట్టించుకోని పాలకులు

చిన్న వయసులోనే కాళ్లు చచ్చుబడిపోవడంతో ప్రత్యేకంగా తోపుడు బండిని తయారు చేయించుకున్న దీప్లానగర్‌కు చెందిన బాలాజీ

విశాలాంధ్ర-ఏ కొండూరు : గతంలో ఎప్పుడో 50 సంవత్సరాల క్రితం అంతుచిక్కని రోగాలు అంటు వ్యాధులు వచ్చి గ్రామాలలో ప్రజలు వందలాదిమంది మృతి చెందే వారిని ఇప్పుడు ప్రస్తుతం ఏ రోగం వచ్చిన వైద్య సదు పాయాలు అందుబాటులో ఉన్నాయని ఆ తరం నాటి వారు ఒకచోట కూర్చున్న సందర్భంలో చెప్పుకుంటూ ఉంటారు కానీ ప్రస్తుతం ఏ కొండూరు మండలం లోని గిరిజనులు కిడ్నీ వ్యాధులతో చిన్న పెద్ద ఆడ మగ అనే తేడా లేకుండా కిడ్నీ వ్యాధులతో బాధపడు తున్నారు వచ్చింది ఫలానా రోగం అని తెలిసిన వైద్యం చేపించుకునే స్తోమత లేక ఇప్పటికే గిరిజన తండాలలో వందలాదిమంది మృత్యువాతకు గుర య్యారు. కొన్ని తండాలలో తల్లిదండ్రులు కిడ్నీ వ్యాధులతో చనిపోవడంతో చిన్న వయసులోనే ఎలా బ్రతకాలో కూడా తెలియని యువకులు అనాథల్లా ఉన్నారు. కొందరు ఈ కిడ్నీ రోగాల వల్ల తమ కుటుంబ సభ్యులకు భారంగా మారి చావను లేక బ్రతకను లేక మంచాలలో చావు కోసం ఎదురుచూస్తూ అలమటిస్తున్నారు. ఏ కొండూరు మండలంలోని దీప్లానగర్ తండాలో పట్టుమని 100 ఇల్లు కూడా ఉండవు అక్కడ ఇప్పటివరకు మరణించిన మరణాలను చూస్తే ఎంతటి వారికైనా కన్నీళ్లు ఆగవు ఆ తండా వాసులు చేసుకున్న పాపం అక్కడ ఉన్న నీటిని తాగటమే అంతేకాక చైతన్య నగర్ తండా రేపూడి తండా మాన్సింగ్ తండా గొల్లమందల తండా లక్ష్మీపురం వెంకట తండా మత్తియ తండాల్లో ఇప్పటికే ఈ కిడ్నీ వ్యాధి మహమ్మారి వందలాది మంది ప్రాణాలను బలిగొంది. ఒక తరం వారు సుమారు 400 మంది ఈ వ్యాధి వల్ల మృత్యువాత పడగా ప్రస్తుతం పైన పేర్కొన్న తండాలలో వంద లాది మంది కిడ్నీ వ్యాధులతో బాధపడుతు మంచాల్లో ఉన్నారు కిడ్నీ వ్యాధుల విషయంపై సీపీఐ పార్టీ అనేక ఉద్యమాలను ఆందోళనలు నిర్వహించిన సంద ర్భాలు ఉన్నాయి. అయినా పాలకులలో మాత్రం ఎలాంటి చలనం కలగడం లేదు గతంలో ఈ మండ లంలో మాజీఎయిమ్స్ డైరెక్టర్ రాజారెడ్డి తన బృందం తో ఈ మండలానికి వచ్చి ఈ ప్రాంతంలోని మట్టి నీరు పశువుల పేడలను పరీక్షల నిమిత్తం తీసుకువెళ్లి నివేదికను బయట పెట్టకపోయినా ఈ ప్రాంతంలో ఉన్న నీరు కలుషితం అయ్యిందని నీటి వల్లే కిడ్నీ వ్యాధులు ప్రబలుతున్నాయని ఈ ప్రాంతంలో పండించిన పంటలను కూడా తింటే ప్రమాదమేనని ఆయన అన్నట్లు వార్తలు వినిపించాయి. ఈ విషయం వైద్య అధికారులకు ప్రజా ప్రతినిధులకు తెలిసినా కూడా ఎవరు తమకు తెలియనట్లే వ్యవహరిస్తారు. ఈ కిడ్నీ వ్యాధుల సమస్యలపై సీపీఐ పార్టీ ఆధ్వ ర్యన ప్రజా ఆరోగ్య పరిరక్షణ పాదయాత్ర ఆగస్టు 27, 28, 29 తేదీల్లో ఏ కొండూరు నుండి కలెక్టర్ కార్యాలయం వరకు జరుగుతున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి మేకల డేవిడ్ తెలిపారు.

రేపు కార్పొరేటీకరణకు-ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా ధర్నా

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చిలకా చంద్రశేఖర్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : కార్పొరేటీకరణకు-ఆపరేషన్ కగార్‌కు వ్యతిరే కంగా ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర శాఖ అధ్వర్యంలో ఈనెల 26న ధర్నాచౌక్ వద్ద నిరసన ధర్నా నిర్వహి స్తున్నామని దీనిని ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు పెద్దఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక కో-ఆర్డినేటర్ చిలుకా చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు. శనివారం గాంధీనగర్ లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసీ హక్కులను పరిరక్షించే చట్టాలను తుంగలో తొక్కి వారిని అణిచి వేసినందుకు రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక అణిచివేత విధానాలను అవలంబిస్తున్నాయన్నారు. కేంద్రం కార్పొరేటీకరణ చేస్తుందని, రాజ్యాంగ హక్కులను ఉల్లంఘన చేస్తున్నారని, చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, ఒరిస్సా ఏటబిలో రాజ్యాంగ ఉల్లంఘన చేసి ఆదివాసీల హననానికి జనవరి నెలలోనే బీజేపీ ప్రభుత్వం 177 మందిని చంపివేసి మావోయి స్టుగా చిత్రీ కరుస్తున్నారన్నారు. చనిపోయిన వారిలో ఆదివాసి వులే ఎక్కువ సంఖ్యలో ఉన్నారని ఏజెన్సీ ప్రాంతం లో పోలీసులను, బిఎస్‌ఎఫ్ మొదలగు కేంద్ర బలగాలను మోహరిస్తున్నారని, డ్రోన్లు, సూపర్స్, రాకెట్ లాంచర్లను ఉపయోగించి బాంబులు వేస్తున్నారని, పది కిలోమీటర్ల దూరంలో ఉండి కూడా రాకెట్ లాంచర్ల ద్వారా ఆది వాసీలను చంపేస్తున్నారని, ఢిల్లీ నుండి గల్లీ దాకా ఆది వాసీల హననం జరుగుతుందన్నారు. వాటికి వ్యతిరేకంగా ఈ ధర్నాకు పలువురు నాయకులు వస్తున్నారని తెలిపారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.ఆంజనేయులు, విరసం రాష్ట్ర అధ్యక్షులు అరసవల్లి కృష్ణ, ప్రగతిశీల కార్మిక సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూసి రెడ్డి కొండారెడ్డి, పిడిఎమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు వై. వెంకటేశ్వరరావు, చిగురుపాటి భాస్కరరావు, ఎస్ లక్ష్మి, పాల్గొన్నారు.

సమాజసేవలో రోటరీక్లబ్ సేవలను విస్తృతపరచాలి

విశాలాంధ్ర-మచిలీపట్నంటౌన్: సమాజసేవలో రోటరీ క్లబ్ సభ్యులను పెంచడం ద్వారా సేవలను మరింత విస్తృతపరిచి పేద ప్రజలకు అండగా నిలబడాలని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం మచిలీపట్నం రోటరీ క్లబ్ కార్యాలయంలో 2024 2025 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, మచిలీపట్నం రోటరీ క్లబ్ పేద ప్రజలకు అందించే సేవలను మరింత విస్తృతపరిచిసభ్యత్వాలను పెంచుతూ ముందుకు వెళ్లాలని, గత సంవత్సరం రోటరీ క్లబ్ ద్వారా పేద విద్యార్థులను చదివించడం ల్యాప్‌టాప్ లో ఉచితంగా అందించడం, మెడికల్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరిగిందని, ఈ సంవత్సరం కూడా రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు ముందుకు నడవాలని సూచించారు. నూతన కార్యవర్గంలో డాక్టర్ ఎల్ మోజస్ అధ్యక్షునిగా, అనుపమ ముఖర్జీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనట్లు ప్రకటించి వారితో ప్రమాణ స్వీకారం చేయించినఅనంతరం రోటరీ క్లబ్ చరిత్రను తెలియజేసే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ జ్యోతి, ప్రముఖ న్యాయవాది అస్మతున్నీసా, చిత్తజల్లుసాయి ప్రసాద్, ఏ సతీష్ బాబు, సంజయ్, రఘు,లోకేష్, నవీన్, ప్రదీప్, వాసు, బాబు, తదితర రోటరీ క్లబ్ సభ్యులతో పాటు, రోటరీ క్లబ్ అధ్యక్షుడు కే శివబాబు, పాల్గొన్నారు.

ఇండియా మార్కెట్‌లోకి ఏఎం/ఎన్ఎస్ ఆప్టిగల్

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట : ప్రపంచ ప్రఖ్యాత ఉక్కు తయారీ దారులైన ఆర్సెలార్ మిట్టల్ (ఏఎం) మరియు నిప్పన్ స్టీల్ (ఎన్ఎస్) సంస్థలు సంయుక్తంగా కలర్ కోటెడ్ స్టీల్ బ్రాండ్‌ను ఆప్టిగల్ పేరుతో ఉత్పత్తిని ప్రారంభించాయి. జింక్-అల్యూమినియం-మెగ్నీషియం (జామ్) లోహ పూతతో ఇది రూపుదిద్దుతారు. ఈ సందర్భంగా ఆర్సెలర్‌మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా (ఏఎం/ఎన్ఎస్ ఇండియా) సీఈఓ దిలీప్ ఊమెన్ మాట్లాడుతూ, గృహ, వాణిజ్య ప్రాజెక్టుల కోసం రూఫింగ్, ఫెన్సింగ్ మరియు క్లాడింగ్, ప్రీ-ఇంజినీ రింగ్ భవనాల కోసం పనిచేస్తుందన్నారు. తుప్పు పట్టకుండా ఉక్కుకు సరికొత్త లోహపు పూత, విమానాశ్రయాలు, పారిశ్రామిక గిడ్డంగులు మరియు స్టేడియంల నిర్మాణంలో ఎంతో పాత్ర పోషిస్తుందన్నారు. ఏఎం/ఎన్ఎస్ ఇండియా ప్రస్తుతం సుమారు 700,000 టన్నుల కలర్-కోటెడ్ కెపాసిటీని కలిగి ఉందని, 2026 నాటికి సామర్థ్యాన్ని 1 మిలియన్ టన్నులకు పెంచాలని యోచిస్తోందన్నారు. ఈ సామర్థ్య విస్తరణతో, కంపెనీ మార్కెట్ వాటా ప్రస్తుత 20-22 శాతం నుండి 25-27 శాతం వరకు పెరుగుతుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.ఈ హై-ఎండ్ వాల్యూ-యాడెడ్ స్టీల్ 'ఆప్టిగల్' ఆర్సెలర్ మిట్టల్ యూరోప్ యొక్క పేటెంట్ బ్రాండ్. 'ఆప్టిగల్_భారతదేశంలోని ఏదైనా కలర్-కోటెడ్ స్టీల్ ఉత్పత్తికి 25 సంవత్సరాల వరకు పొడిగించే సుదీర్ఘ వారంటీని అందిస్తుంద న్నారు. టిగల్ అనేది హెక్సావాలెంట్ క్రోమియం మరియు హెవీ మెటల్స్ లేని పర్యావరణ అనుకూల ఉత్పత్తి అని, పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడా నికి భద్రత స్థిరత్వాన్ని ప్రోత్సహించడానికి రూపొందించబడిందన్నారు.

కృష్ణాష్టమి ఉత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టినగర్) : విజయవాడ ఇస్కాన్ ఆధ్వర్యంలో 25, 26 తేదీలలో అత్యంత వైభవంగా కృష్ణ జన్మాష్టమి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు బలరాం గోవింద దాస్ తెలిపారు. శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో బలరాం గోవింద దాస్ మాట్లాడుతూ స్క్రూ బ్రిడ్జి వద్ద జగన్నాథ్ మందిరంలో, రెండు వేల కిలోల పుష్పాలతో అభిషేకం, మహా శంఖాభిషేకం, జిల్లాస్థాయిలో ఉట్టి మహోత్సవం, 108 రకాల నైవేద్యాలు సమర్పిస్తామన్నారు. ఉండవల్లి మందిరంలో రాధా శ్యాంసుందర్ వారి ప్రత్యేక మైన దివ్యదర్శనం, కీర్తనలు, మహా హారతులు, జరుగుతాయని పేర్కొన్నారు. 27న ఇస్కాన్ స్థాపకులు శ్రీల భక్తి వేదాంత స్వామి ప్రభు పాదుల 128వ జన్మదిన వేడుకల నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా వివిధ పాఠశాల, కళాశాల విద్యార్థులతో డాన్స్, సింగింగ్, ఫాన్సీ డ్రెస్, ఉట్టి కొట్టడం పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తారన్నారు. ఈ ఉత్సవాలలో నగర ప్రజలంతా పాల్గొని శ్రీకృష్ణుని దివ్య ఆశీస్సులు పొందాలని మందిర అధ్యక్షులు చక్రధారి దాస్ కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో విజయవాడ ఇస్కాన్ మందిర నిర్వాహకులు ప్రజధాం దాస్, శ్రీకాంత్ నరసింహ దాస్, శ్యామ సుందర్ దాస్ పాల్గొన్నారు.

ఫార్మసీ కళాశాలలో స్టార్ట్ అప్స్ పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: స్థానిక గుడ్లవల్లేరు లోని వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసిటికల్ సైన్సెస్ కళాశాలలో ఇన్నోవేషన్ ఇంటూ స్టార్ట్ అప్ (నూతన ఆవిష్కరణలను ప్రారంభ వ్యాపారాలుగా మార్చటం) అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ డి ఎన్ వి శివరాం ప్రొప్రైటర్, స్టార్ ఫార్మసీ గుడివాడ నుండి విచ్చే శారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సృష్టి మరియు నవీకరణ ద్వారా వచ్చే కొత్త ప్రారంభాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ స్టార్ట్ అప్ యువతలో సృజనాత్మకతను పెంచుతూ దేశంలో ఆర్థిక ప్రగతిని పెంపొంది స్తాయని చెప్పారు. డాక్టర్ శివరాం తను ఫార్మసీ, హెటల్స్, డయాగ్నస్టిక్స్ సెంటర్స్ వంటి వ్యాపారాలను ప్రారంభించి వాటిని ప్రతిష్టాత్మక సంస్థలుగా మార్చిన విధానాన్ని విద్యార్థులకు వివరించారు. చివరిగా ముఖ్య అతిథికి మెమెంటో బహుకరించి సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మణరావు తో పాటు ఇన్స్టిట్యూట్ ఇన్నోవేషన్ సెల్ ప్రతినిధి టి శ్రావణి అధ్యాపకులు డాక్టర్ ఎస్ కే అమీనాభి డాక్టర్ పి రవిష,డాక్టర్ టి.ప్రశాంతి, డాక్టర్ టి బాలకృష్ణ, బి. సత్య శ్రీ, వి.ఎల్ వినోద్ కుమార్, డాక్టర్ ఏ. సాయి దాత్రి, డాక్టర్ వి రజిని పాల్గొన్నారు.

ఘనంగా క్విజ్‌పోటీలు

విశాలాంధ్ర-విజయవాడ : స్థానిక మేరిస్టెల్లా ఇండోర్ స్టేడియంలో జాతీయ స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించాయి. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన 450 పాఠశాలలకు చెందిన 8 నుంచి 10వ తరగతి విద్యార్థులు 1200 మంది పాల్గొన్నారు. విద్యార్థులను ఫిల్టర్సెస్సిఫైనల్రౌండ్లో పాల్గొన్నారు. చివరి 5 జట్లకు, ఐదు జట్ల నుంచి తుది విజేత బిడి. విజేతలను యుబిఐ నిర్వహించే ముంబైలో జరిగే జాతీయస్థాయి క్విజ్ పోటీలకు మరియు విజేతకు రూ.2.00 లక్షల ప్రైజ్ మనీ ఇస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఆరోగ్యసేవ ముఖ్యకార్యనిర్వాహణాధికారి లక్ష్మీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ "విద్యయొక్క ప్రాముఖ్యత మరియు జీవితంలో లక్ష్యం" అనేఅంశంపై విద్యార్థులను ఉద్దేశించి కీలకోపన్యాసం చేశారు. జనరల్మేనేజర్, జోనల్హెడ్, కన్వీనర్ ఎస్ఎల్బీసీ (స్టేటెవెల్యాంకర్సమితీ) శ్రీనివాసరావు, డిప్యూటీ జోనల్ శారదమూర్తి, ఎం.శ్రీధర్రావు పాల్గొన్నారు.

ఐఎల్ట్స్ 19ని ప్రారంభించిన కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అండ్ అసెస్‌మెంట్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఐఎల్ట్స్ పరీక్షకు సహ భాగస్వాములుగా కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అండ్ అసెస్‌మెంట్ అధికారిక కేంబ్రిడ్జ్ పరీక్షల తయారీ రిసోర్సు 'ఐఎల్ట్స్ 19'ని ప్రారంభించింది. న్యూఢిల్లీలోని కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అండ్ అసెస్‌మెంట్, కంబైన్డ్ ఇంగ్లీష్ సౌత్ ఏషియా హెడ్ టీకే అరుణాచలం నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో దీన్ని ప్రారంభిం చారు. ప్రపంచవ్యాప్తంగా ఆంగ్ల భాషా ప్రావీణ్యాన్ని గుర్తించే మొదటి అంచ నాగా, ఐఎల్ట్స్ విద్యా సంస్థలు, యజమానులు, ఇమ్మిగ్రేషన్ అధికారులచే భాషాపరమైన సామర్థ్యా నికి ప్రమాణంగా గుర్తించబడింది. ఐఎల్ట్స్ 19, విదేశీ విద్య లేదా ఉద్యోగ అవకా శాలను లక్ష్యంగా చేసుకునే వారికి నుంచి ఒక ప్రామాణికమైన పరీక్ష తయారీకి రిసోర్సుగా కేంబ్రిడ్జ్ పని చేస్తోంది.

సామ్‌సంగ్ గెలాక్సీ వాచీల్లో గుండె లయ నోటిఫికేషన్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): గెలాక్సీ వాచీల కోసం సామ్‌సంగ్ హెల్త్ మానిటర్ యాప్‌లో ఇర్రెగ్యులర్ హార్ట్ రిథమ్ నోటిఫికేషన్ ఫీచర్‌ను తీసుకు వచ్చి నట్లు సామ్‌సంగ్ ప్రకటించింది. యాప్‌లో ఉన్న బ్లడ్ (ప్రెజర్, ఎలక్ట్రో కార్డియో గ్రామ్, మానిటరింగ్ సామర్థ్యాలతో కూడిన కొత్త ఫీచర్, గుండె దడను సూచించే గుండె లయలను గుర్తించడంలో సహాయపడుతుంది.గెలాక్సీ వాచ్ వినియోగదా రులకు తమ గుండె ఆరోగ్యంపై మరింత సమగ్రమైన అవగాహనను అందిస్తుంది.

ఏపీ తెలంగాణల్లో ఉత్పత్తి, పంపిణీని పెంచిన పిడిలైట్ రాఫ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పిడిలైట్ ఇండస్ట్రీస్ నుండి ప్రముఖ టైల్స్ ఎడ్హెసివ్ బ్రాండ్ అయిన రాఫ్ హైదరాబాద్ సమీపంలోని జడ్చర్లలో తమ కొత్త తయారీ కేంద్రాన్ని ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఈశాన్య కర్ణాటక మార్కెట్లలో అధిక నాణ్యత గల టైల్ ఎడ్హెసివ్ ఉత్పత్తుల కోసం పెరుగుతున్న డిమాండ్లను తీర్చడానికి ఈ సదుపాయం తోడ్పడనుంది. పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ భరత్ పూరి మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మార్కెట్లలో ప్రీమియం, ప్రత్యేక ఉత్పత్తులకు డిమాండ్ పరంగా స్థిరమైన పెరుగు దలను మేము గమనించాము. వినియోగదారులకు మెరైన ఎడ్హెసివ్ పదార్థాలను అందించడం, తయారీని మార్కెట్లకు చేరువ చేయడం మా లక్ష్యం" అని అన్నారు.

సరికొత్త కలర్ ట్రిమ్, బ్లాక్ మెటాలిక్ సిల్వర్ తో రూపొందించిన హీరో గ్లామర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సుదూరం పాటు కనిపించేలా ఎల్ ఈ డి హెడ్‌ల్యాంప్, సవాళ్లతో కూడిన పరిస్థితులలో సైతం మెరుగైన భద్రత కోసం ఈ విభాగంలో మొట్టమొదటి సారిగా హజార్డ్ ల్యాంప్ మరియు ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంధనం, సమయాన్ని ఆదా చేయడం కోసం స్టాప్ స్టార్ట్ స్విచ్ వంటి అత్యుత్తమ-శ్రేణి ఆవిష్కరణలను మోటర్‌సైకిల్ కలిగి ఉంది. హీరో గ్లామర్ 2024 రెండు వేరియంట్‌లలో లభిస్తుంది. డ్రమ్ వేరియంట్ ధర డిస్క్ ధర రూ.83,598 కాగా డిస్క్ వేరియంట్ ధర రూ.87,598 (ఎక్స్-షోరూమ్ ఢిల్లీ).

గోద్రెజ్ ఆగ్రోవెట్ గ్రేసియాతో ఆరోగ్యమైన మొలకలు

విశాలాంధ్ర-గుంటూరు : గ్రేసియాతో శుద్ధి చేసిన మొలకలు ఆరోగ్యంగా ఉంటాయి. నర్సరీ యజమానులకు మరింత వ్యాపారం జరిగేందుకు ఇది తోడ్పడుతుందని గోద్రెజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సిఇఒ రాజవేలు ఎన్‌కె అన్నారు. గోద్రెజ్ ఆగ్రోవెట్ యొక్క గ్రేసియా ఆరోగ్యకరమైన నారు పెంపకంలో చురుకైన విధానాన్ని అందిస్తుంది. సరైన సమయంలో, సరైన పరిమాణంలో గ్రేసియాను వినియోగించటం ద్వారా, నర్సరీ యజమానులు ప్రధాన పొలాల్లో మెరుగైన నాట్ల కోసం ఆరోగ్యకరమైన, తెగులు లేని నారును నిర్ధారించవచ్చు.

కోర్టు తీర్పు ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలి

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్): క్యాచ్ అప్ రూల్ పై విద్యుత్ సంస్థలో సుప్రీంకోర్టు /హైకోర్టు లు ఇచ్చిన తీర్పు ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ బి .సి మరియు ఓ.సి ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేశారు. ప్రమోషన్‌లలో జరుగుతున్న అనేక తప్పిదాలను సరిచేస్తూ సుప్రీమ్ కోర్టు గతము లో నాగరాజ్ మరియు జెర్నల్ సింగ్ కేసుల ద్వారా కొన్ని ప్రొసీజర్ లు, ఫాలో అవ్వాలని తీర్పులు ఇచ్చారు. ఈ రెండు జడ్జిమెంట్స్ ఆధారంగా ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి హైకోర్టు తెలుగు రాష్ట్రాలలో ప్రమోషన్లు ఇచ్చేటప్పుడు కొన్ని పెరామీటర్స్ ఫాలో అవ్వాలని అన్నారు. ఈ అంశంపై డిపార్టుమెంట్స్‌లలో పనిచేస్తున్న బీసీ, ఓసీ ఉద్యోగులు కోర్టుల్లో కేసులు వేయగా రెండు తెలుగు రాష్ట్రాల విద్యుత్ సంస్థలకు ప్రమోషన్లలో ఇచ్చేటప్పుడు ఈ అంశాలన్నీ పరిశీలించి 2011 నుండి రివ్యూ చేసి ఇవ్వాలని తీర్పులు ఇచ్చారు. ఈ తీర్పు అమలు చేయని నేపథ్యములో విద్యుత్ బి.సి ఓ.సి ఉద్యోగుల సంక్షేమ సంఘాలు రెండు రాష్ట్రాల్లో కంటెంప్ట్ ఫైల్ చెయ్యగా తెలంగాణా లో అన్ని రకాల ప్రమోషన్లను నిలిపివేసి రివ్యూ చేస్తున్నారు. ఈ సమావేశములో విద్యుత్ సంస్థల్లో ప్రమోషన్లలో రిజర్వేషన్‌లలో బి .సి మరియు ఓ .సి, మైనారిటీ ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయముపై సుదీర్ఘ సమావేశం అనంతరం ఈ అంశాల పై పోరాడటానికి ఒక జాయింట్ యాక్షన్ కమిటీ గా ఫార్మ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ కి. చైర్మన్ గా శ్రీ పోలాకి శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీ గా శ్రీమతి వి .అనురాధ, కన్వీనర్ .కె .శ్రీనివాస్, కో .కన్వీనర్ ఎం రామకృష్ణ ఎన్నియ్యారు. మెరిట్ సినియార్టీ, మరియు క్యాచ్ అప్ రూల్ పై వేసిన కమిటీ రిపోర్ట్ ను బహిర్గతం చేసి వెంటనే వాటిని కోర్టు తీర్పు ప్రకారం అమలుచేయాలని డిమాండ్ చేస్తూ అమలు చేయని పక్షంలో వాటిపై గట్టిగా సమిష్టి పోరాటం చేయాలని తీర్మానించారు. త్వరలో ఈ జాయింట్ యాక్షన్ కమిటీ కంపెనీ మరియు జిల్లా స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి విధి విధానాలు తెలిపారు.

ప్రకృతి సేద్యం ద్వారానే మానవ మనుగడ సాధ్యం

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట: ప్రకృతి సేద్యం ద్వారానే మానవ మనుగడ సాధ్యమని గ్రీన్ ల్యాండ్ క్యాపిటల్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నిడదవోలు వినయ్ రామ్ సూచించారు. భారతీ నగర్ లోని నోవాటెల్ హోటల్ లో గ్రీన్ ల్యాండ్ క్యాపిటల్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం ప్రకృతి సేద్యం అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సును ఉద్దేశించి గ్రీన్ ల్యాండ్ కాపిటల్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వినయ్ రామ్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ భూములన్నీ కెమికల్ తో నిండిపోయాయన్నారు. దేశంలో కేవలం 1.5శాతం మాత్రమే సారవంతమైన భూములు ఉన్నాయని తెలిపారు. 75 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని కానీ సరిపడా సారవంతమైన భూములు లేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రకృతి సేద్యం ద్వారా పండించిన కూరగాయలు తినడం ఆరోగ్యానికి ఎంతో మంచిదని ఆయన సూచించారు. రసాయనికంగా మారిన భూములను సారవంత మైన భూములుగా మార్చాలనదే తమ సంస్థ ముఖ్యమని ఆయన తెలిపారు. దీనిపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలియజేశారు. పంట భూములను కొనుగోలు చేసిన వారి నుంచి తాము ఆ భూములలో సేంద్రియ పంటలు పండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే సుమారు 18 ఎకరాల్లో సేంద్రీయ పద్ధతుల్లో పంటలు పండిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు జి కోటేశ్వరరావు, ఎం రమేష్ నాయుడు, ఈ.కిరణ్ కుమార్,ఎన్ పూర్ణచంద్రరావు, బి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ్ కుల హక్కు పరిరక్షణ సంఘం అధ్యక్షుడిగా పిల్లి రామారావు



విశాలాంధ్ర-గన్నవరం : గౌడ్ కుల హక్కుల పరిరక్షణ సమితి సంఘం జాతీయ అధ్యక్షులు నక్కకృష్ణగౌడ్ చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ కృష్ణ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా పిల్లి రామారావు గౌడ్ గన్నవరం నియామక పత్రం అందజేయడం జరిగింది.. పిల్లి రామారావు గౌడ్ మాట్ల డుతూ గౌడ్ కుల హక్కుల సాధనలో భాగంగా జరిగే ఏ పోరాటమైన అందులో ముందుంటానన్నారు మరియు నాపై నమ్మకముంచి కృష్ణాజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నన్ను నియమించినందుకు జాతీయ అధ్యక్షులు నక్కకృష్ణగౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యకమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కమహేందర్ గౌడ్ జాతీయ ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి బొల్లా వెంకటేశ్వర్ రావు గౌడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టిబొమ్మ వంశీ కృష్ణగౌడ్ కృష్ణ జిల్లా అధ్యక్షులు బెజవాడ నాగేశ్వరరావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

26 నుంచి జాతీయ క్రీడాదినోత్సవ ప్రత్యేక పోటీలు

- క్రీడాంశాలతో పాటు క్విజ్, వ్యాసరచన తదితర విభాగాల్లోనూ పోటీలు
- జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎస్ఏ అజీజ్

విశాలాంధ్ర- విజయవాడ స్పోర్ట్స్ : ఈ నెల 29వ తేదీన మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా నిర్వహించే జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించు కొని రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ, జిల్లా కలెక్టర్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ నెల 26 నుంచి 31వ తేదీ వరకు క్రీడలతో పాటు క్విజ్, వాసరచన తదతర అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎస్ఏ అజీజ్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారమిక్కడ ఓ ప్రకటన విడుదల చేశారు. పోటీలను పాఠశాలలు, కళాశాలలతో పాటు జిల్లాస్థాయిలో ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. వాక్/రేస్, వాలీబాల్, హాకీ, మినీ ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్, చెస్, బాక్సింగ్, జూడో, వెయిట్ లిఫ్టింగ్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించను న్నట్లు వివరించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేయడంతో పాటు వివిధ వేదికలపై ప్రతిభచూపిన క్రీడాకారులను ఐజీఎం స్టేడియంలో జరిగే కార్యక్రమంలో సత్కరించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని క్రీడాకారులు, విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోటీల్లో పాల్గొనేందుకు అర్హతలు, ఇతర వివరాలకు 9494481669 ఫోన్ నంబర్‌లో సంప్రదించొచ్చని ఎస్ఏ అజీజ్ తెలిపారు.

శ్రీ అక్షర ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల పట్టణంలో శ్రీ అక్షర ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఘనంగా శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు జరిగాయి.శ్రీ అక్షర స్కూల్ చైర్మన్ గడిపూడి శ్రీరామ్,కరస్పాండెంట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు నిర్వహించారు. బాలికలు గోపిక వేషధారణలో బాలురు శ్రీకృష్ణ వేషధారణలో అలరించారు.చిన్నారులు శ్రీకృష్ణ గోపిక వేషధారణలో నృత్యాలు చేసి చూపరులను ఆకట్టుకున్నారు, అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ అక్షర ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ రామారావు మాట్లాడుతూ ప్రతి ఏడాది శ్రావణ మాసంలో కృష్ణపక్షంలో వచ్చే అష్టమి తిథి నాడు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడు కలు జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థులకు పండుగ విశిష్టత సంస్కృతి సంప్రదాయాలు నేర్పాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు.ప్రతి పండుగ వెనుక ఒక చారిత్రాత్మకమైన అంశం ఉంటుందని దానిని విద్యార్థులకు వివరించడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థుల మనోవికాసానికి ఇలాంటి వేడుకలు ఎంతో దోహదపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ రామారావు,స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సర్కిల్ టు సెర్చ్ తో సామ్‌సంగ్ గెలాక్సీ ఏ55 5జీ, గెలాక్సీ ఏ35 5జీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సామ్‌సంగ్ గెలాక్సీ ఏ55 5జీ, గెలాక్సీ ఏ35 5జీ స్మార్ట్‌ఫోన్లు సర్కిల్ టు సెర్చ్ విత్ గూగుల్ అనే ఏఐ ఫీచర్‌తో అందుబాటులోకి వచ్చాయి. పరిమిత వ్యవధి ఆఫర్ కింద, గెలాక్సీ ఏ55 5జీ ధర రూ. 33,999, గెలాక్సీ ఏ35 5జీ ధర రూ. 25,999గా వుంది. ఇవి గొరిల్లా గ్లాస్ విక్టస్ ప్లస్, ఏఐ ద్వారా మెరుగుపరచబడిన కెమెరా ఫీచర్లు, సామ్‌సంగ్ నాక్స్ వాల్ట్, నాలుగు ఓఎస్ అప్‌గ్రేడ్‌లు, ఐదేళ్ల భద్రతా నవీకరణలతో సహ బహుళ ప్రతిష్టాత్మక ఫీచర్లను కలిగి ఉన్నాయి.

ఉచిత మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర-గుడివాడ : ఎన్టీఆర్ స్టేడియం వాకర్ క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియం సమీపంలో 200 మందికి అను గ్రూప్ ఆఫ్ హస్పటల్స్ వైద్య బృం దంతో ఉచితంగా బి.పి, సుగర్, గుండె పరీక్షలు ఇ.సి.జి, 2డి,ఎకో,కంటి పరీక్షలు నిర్వహించారు. వాకర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డా.ఖాన్, డా.రక్షిత, డా.శ్రీకాంత్, డా.సుజాత, డా.అజయ్‌లు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు సహకారంతో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కళ్లజోడు అవసరమైన వారికి తక్కువ ధర రూ.300 అందజేశారు. పూర్వ గవర్నర్లు పర్వతనేని చంద్రశేఖర్, మున్నలూరి రామకృష్ణ, వంగపండు బ్రహ్మాజీ, కందిలపల్లి సూర్యనారాయణ, పాల్గొన్నారు.